కొమ్ము శ్రీనివాస్ 96660 23180, 8096660656

తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :02, సంచిక : 356 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శుక్రవారం ఏప్రిల్ 04, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur






## ఆ భూములపై సుప్రీం ఆదేశాలను పాటిస్తాం: భట్టి

### కోర్టు అడిగిన సమాచారాన్ని గడువులోగా పంపిస్తాం

**హైదరాబాద్,ఏప్రిల్3(తెలుగు వెలుగు):** కంచ గచ్చిబౌలి భూముల్లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పనులను వెంటనే ఆపేయాలంటూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారి చేసిన నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క స్పందించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తామని ఆయన అన్నారు. కోర్టు అడిగిన సమాచారాన్ని గడువులోగా పంపిస్తామని తెలిపారు. కోర్టులపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, న్యాయం గెలుస్తుందని చెప్పారు. ఈ భూముల కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థుల పట్ల కఠినంగా వ్యవహ రించొద్దని పోలీసులను ఆదేశించినట్లు భట్టి వివరిం చారు. కాగా, హెచ్ సియుకు సంబంధించిన భూము లను స్వాధీనం చేసుకుని చదును చేసుకుందుకు ప్రయత్నిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీం కోర్టులో విచారణ జరిగి ంది. ఆ భూముల్లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అన్ని పనులను నిలిపివేయాలని ఆదేశాలు జారి చేస్తూ.. సిఎస్ ను ప్రతివాదిగా చేర్చింది. తమ ప్రశ్నలకు సిఎస్ సమాధానం చెప్పాలని న్యాయస్థానం పేర్కొంది.

## రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

- సభలో ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
- సుదీర్ఘ చర్చ అనంతరం ఓటింగ్
- బిల్లు రాజ్యాంగంపై దాడి అన్న సోనియా



**న్యూఢిల్లీ,ఏప్రిల్3(తెలుగు వెలుగు):** సుదీర్ఘ చర్చ తర్వాత లోక్‌సభలో ఆమోదం పొం దిన వక్ఫ్ సవరణ బిల్లును కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గురువారం ఎగువసభలో ప్రవేశపెట్టారు. అనంతరం దీనిపై చర్చ ప్రారంభించారు. వివరాలు 2లో

## గచ్చీబౌలి భూములపై ప్రభుత్వానికి షాక్

- చెట్ల నరికివేతపై ధర్మాసనం సీరియస్
- చట్టాన్ని ఎలా చేతుల్లోకి తీసుకుంటారు
- ఎలాంటి పనులు చేపట్టవద్దన్న సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ,ఏప్రిల్3(తెలుగు వెలుగు):** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. సుమోటాగా కేసు స్వీకరించిన ధర్మాసనం.. ఆ భూముల్లో ఎలాంటి పనులు చేపట్టవద్దంటూ స్టే విధించింది. తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకూ తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ఉన్నత న్యాయస్థానం గురువారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వంపై జస్టిస్ గవాయ్ ధర్మాసనం సీరియస్ అయ్యింది. మూడ్రోజుల వ్యవధిలో వంద ఎకరాల్లో చెట్లు



కొట్టేయడం మామూలు విషయం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. దీన్ని చాలా సీరి యస్ అంశంగా పరిగణించింది. చట్టాన్ని చేతు ల్లోకి ఎలా తీసుకుంటారంటూ వివరాలు 2లో



## సుప్రీం తీర్పుతో సెంట్రల్ వర్సిటీ విద్యార్థుల హర్షం

**హైదరాబాద్,3(తెలుగు వెలుగు):** కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలపై హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌సీయూలో విద్యార్థులు సంబురాలు నిర్వహించారు. సుప్రీంకోర్టు తీర్పుతోనైనా రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలు విరమించుకోవాలని విద్యార్థులు సూచించారు. జీవ వైవిధ్యాన్ని కాపాడుకునేందుకు పోరాటం కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.

## బిసి గర్జనకు రాహుల్ వస్తాడని చెప్పలేదు

- అయినా కాంగ్రెస్ అగ్రనేత మద్దతు ఉంది
- డిల్లీ బిసి గర్జాన సభపై పిసిసి చీఫ్



**హైదరాబాద్,ఏప్రిల్3(తెలుగు వెలుగు):** తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారిన బీసీ రిజర్వేషన్లపై టీపీసీసీ నేత మహేష్ గౌడ్ స్పందించారు. రాహుల్ గాంధీ బీసీ గర్జనకు హాజరవుతారని కాంగ్రెస్ ఎప్పుడు ప్రకటించ లేదని స్పష్టం చేశారు. వక్ఫ్ బిల్లుతో సంబంధం ఉన్న అంశాల కారణంగా రాహుల్ గాంధీ ఈ కార్యక్రమానికి రాలేకపోయారని తెలిపారు. అయితే, బీసీ రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ పూర్తి మద్దతు ఇస్తారని హామీ ఇచ్చారు. అలాగే హైదరాబాదులోని సెంట్రల్ వర్సిటీ భూ ములపై ఇటీవల జరుగుతున్న చర్చ పై కూడా ఆయన స్పందించారు. ఐఈ÷ఖ భూములు ప్రభుత్వానికి చెందినవేనని, ఇది కోర్టు పరిధిలో ఉన్న అంశమని ఆయన తెలిపారు. విద్యాసంస్థల అవసరాల కోసమే ఈ భూములను వినియోగిం చుకుంటామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాం లో జరిగిన భూ అక్రమాలపై వివరాలు 2లో



## సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

### - విద్యార్థులకు అండగా ఉంటామన్న రఘునందన్

**హైదరాబాద్,3(తెలుగు వెలుగు):** హెచ్‌సీయూ భూముల విషయంలో సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని బిజెపి ఎంపి రఘునందన్ రావు అన్నారు. ఓవైపు విద్యార్థులు, ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. విద్యార్థులకు భాజపా అండగా ఉంటుందని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ తీరుపై హెచ్‌సీయూ విద్యార్థుల పోరాట ఫలితంగానే కోర్టు తీర్పు వచ్చిందన్నారు. యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం మేం కూడా పోరాడతాం. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నడుచుకోవాలన్నారు. వివరాలు 2లో

## పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

- ముగిసిన ఇరుపక్షాల వాదనలు
- తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం ధర్మాసనం




**న్యూఢిల్లీ,ఏప్రిల్3(తెలుగు వెలుగు):** తెలంగాణలో పార్టీ మారిన పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారంపై విచారణ పూర్తయ్యింది. సుప్రీం తీర్పును రిజర్వ్ చేసింది. ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై గురువారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఇదే అం శంపై బుధవారం కూడా సుదీర్ఘవిచారణ జరిగి ంది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. స్పీకర్ తరపున సీనియ ర్ కౌన్సిల్ ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిం చారు. గురువారం స్పీకర్ కార్యదర్శి తరపున సిం ఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ కార్యదర్శి తరపున అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించే విషయంలో ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవని సింఘ్వి తెలిపారు. మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైనదని, ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారని అన్నారు. అలాగే రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమై నదని, ప్రస్తుత ఆ అంశానికి సరిపోదని సింఘ్వి కోర్టుకు తెలిపారు. దీంతో రాణా కేసులో కోర్టు జోక్యం చేసుకుని అనర్హత విధించిందని జస్టిస్ గవాయ్ తెలిపారు. మీ దృష్టిలో రీజనబుల్ టైమ్ అంటే ఏంటి అని సింఘ్విని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. న్యాయవాదులు ఇలాంటి కేసుల విషయంలో వ్యవహరించే విధానం చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. సుప్రీంకోర్టుకు వచ్చిన తర్వాత న్యాయవాదుల తీరు పూర్తిగా మారిపోతోందని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. వివరాలు 2లో

## రాష్ట్రంలో పలు చోట్ల వర్షం

- ఉరుములు,మెరుపులతో భారీ వాన
- పాలమూరు జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మృతి
- హైదరాబాద్‌లో భారీ వర్షంతో పలు ప్రాంతాలు జలమయం
- ట్రాఫిక్ జామ్‌లతో వాహనదారుల ఇక్కట్లు
- అధికారులను అప్రమత్తంచేసిన సిఎం రేవంత్
- నగరంలో తక్షణ చర్యలు చేపట్టాలన్న మంత్రి పొన్నం



**హైదరాబాద్,3(తెలుగు వెలుగు):** రాష్ట్రంలోని పలు జిల్లాలో పిడుగులు, మెరుపులతో అకాల వర్షం కురిసింది. మహబూబ్‌నగర్ జిల్లాలో పిడుగుపడి ఇద్దరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. అమ్రాబాద్ ఉమ్మడి మండలంలోని పదర కోడోనిపల్లి గ్రామంలో గురువారం మధ్యాహ్నం పిడుగుపడింది. కండ్లగుంట గ్రామ సమీపంలో వేరుశనగ పంట వివరాలు 2లో

## ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో హైడ్రా కమిషనర్ పరిశీలన



**హైదరాబాద్,3(తెలుగు వెలుగు):** హైడ్రాకు వచ్చిన ఫిర్యాదులపై కమిషనర్ రంగనాథ్ దృష్టి పెట్టారు. గాజులరామారం క్వారీపై కొంత మంది హైడ్రాకు ఫిర్యాదు చేశారు. క్వారీ లీజు ముగిసినా.. స్థలాన్ని ఖాళీ చేయకుండా కొంత మంది కబ్జాకు ప్రయత్నిస్తున్నారని వచ్చిన ఫిర్యాదును హైడ్రా కమిషనర్ వివరాలు 2లో

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# కెసిఆర్‌కు హైకోర్టులో ఊరట

**● రైల్‌రోకో కేసు కొట్టివేత**

**హైదరాబాద్,ఏప్రిల్3(తెలుగు వెలుగు):** బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. 2011లో నమోదైన రైల్‌రోకో కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తెలంగాణ ఉద్యమ సమయంలో 2011 ఆగస్టు 15న సికింద్రాబాద్‌లో రైల్‌రోకో నిర్వహించారు. ఈ క్రమంలో పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులు చెప్పిన వాంగ్మూలం ఆధారంగా కేసీఆర్‌ను 13వ నిందితుడిగా రైల్వే పోలీసులు చేర్చారు. ఈ మేరకు ప్రజాప్రతినిధుల కోర్టులో పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు. ఈ కేసు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో.. కేసును కొట్టివేయాలంటూ కేసీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. రైల్‌రోకో జరిగిన సమయంలో కేసీఆర్ సంఘటన స్థలంలో లేరని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. కేసీఆర్ పిలుపుతోనే రైల్‌రోకో నిర్వహించారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం.. కేసీఆర్‌పై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది.

# ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో హైడ్రా కమిషనర్ పరిశీలన

(మొదటి పేజీ తరువాయి)

రంగనాథ్ క్షేత్ర స్థాయిలో విచారించారు. దీని పక్కనే కబ్జాలో ఉన్న స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్థలాలను కూడా పరిశీలించారు. 400 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా చూడాలని హైడ్రా కమిషనర్‌రంగనాథ్‌అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి మండలం నల్లగండల చెరువునాలాలో పోసిన మట్టిని తొలగించాలని వెర్టెక్స్ నిర్మాణ సంస్థకు ఆదేశాలు జారీ చేశారు. ఇంకా గోపన్నపల్లిలో మేల్లకుంట, పుప్పాల గూడలోని మామసాని కుంటలు కబ్జాకు గురయ్యాయని కంప్లెయింట్ రావడంతో వాటిని కూడా పరిశీలించారు..

# సుప్రీం తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు


(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ అనుమతి లేకుండా చెట్లు- కొట్టవద్దని వాల్టా చట్టం చెబుతోంది. ఒక్క చెట్టు- కొట్టడానికే అనుమతి అవసరమైతే.. వందల చెట్లు ఎలా కొట్టారు? మమ్మల్ని ఎవరూ ఏమీ చేయలేరని అనుకున్న ప్రభుత్వానికి సుప్రీం తీర్పు చెంపదెబ్బ వంటిదని రఘునందన్ పేర్కొన్నారు.

# 400 ఎకరాల్లో చెట్ల నరికివేతపై స్టే

**- సుప్రీం తీర్పు కనువిప్పు కావాలి: మాజీమంత్రి హరీష్ రావు**

**హైదరాబాద్,ఏప్రిల్3(తెలుగు వెలుగు):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల్లో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం ఆహ్వానించదగ్గ పరిణామం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి దుందుడుకు చర్యలకు ఇది చెంపపెట్టు లాంటిది అని తెలిపారు. నిన్న పార్టీ ఫిరాయింపుల విషయంలో మొట్టికాయలు, నేడు హెచ్‌సీయూ భూముల విషయంలో సుప్రీం అక్షింతలు వేసిందన్నారు. అధికారం ఉంది కదా అని ఏది పడితే అది చేస్తామంటే, చట్టం చూస్తూ ఊరుకోదు అని హరీశ్‌రావు మండిపడ్డారు. పర్యావరణాన్ని కాపాడడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందినపుడు న్యాయస్థానం మార్గదర్శకంగా ఉండడం శుభ పరిణామం. ఇది విద్యార్థుల విజయం, పర్యావరణ ప్రేమికుల విజయం, సామాజిక వేత్తల విజయం. హెచ్‌సీయూ భూములు కాపాడుకునేందుకు ఎంతగానో పోరాటం చేసిన విద్యార్థులకు, తెలంగాణ సమాజానికి హరీశ్‌రావు అభినందనలు తెలిపారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో హైకోర్టు రిజిస్ట్రార్ మధ్యంతర నివేదికను సుప్రీంకోర్టుకు పంపింది. ఈ నివేదికను పరిశీలించిన అనంతరం కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ చర్యలు అన్నీ నిలిపివేయాలంటూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ప్రతివాదిగా కోర్టు చేర్చింది. అత్యవసరంగా కార్యకలాపాలు చేపట్టాల్సిన అవసరం ఏంటని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. చట్టాన్ని చేతుల్లోకి ఎలా తీసుకుంటారని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. తమ ప్రశ్నలకు సీఎస్ సమాధానం చెప్పాలని కోర్టు ఆదేశించింది. ఇది చాలా తీవ్రమైన అంశం అని జస్టిస్ గవాయ్ ధర్మాసనం పేర్కొంది. అఫిడవిట్ దాఖలు చేయాలని కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నెల 16న తదుపరి విచారణ చేపట్టనుంది.



# రాజ్యసభకు చేరిన వక్ఫ్ సవరణ బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం లోక్‌సభలో 14 గంటలకు పైగా చర్చ జరిగింది. విపక్షాల ఆరోపణలు, అధికారపక్షం కౌంటర్లతో సభ వాడీవేడిగా సాగింది. అనంతరం ఓటింగ్ ప్రక్రియ నిర్వహించగా. బిల్లుకు అనుకూలంగా 288 మంది, వ్యతిరేకంగా 232 మంది సభ్యులు ఓటు వేశారు. 56 ఓట్ల తేడాతో ప్రతిపక్షాల అభ్యంతరాలు వీగిపోయాయి. రాజ్యసభలోనూ దీనిపై చర్చ కోసం 8 గంటలు కేటాయించారు. అవసరమైతే సమయాన్ని పెంచనున్నారు. అనంతరం ఓటింగ్ చేపడతారు. ఎగువ సభలోనూ అధికార ఎన్డీయేకు స్వల్ప ఆధిక్యం ఉండటంతో బిల్లు గట్టెక్కడం లాంఛనమే అనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఉభయ సభల్లో ఆమోదం పొందిన అనంతరం రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారనుంది. లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదం పొందడంపై కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగంపై నిస్సిగ్గుగా దాడి జరిగిందని అభిప్రాయపడ్డారు. గురువారం రాజ్యసభలోకి వెళ్లే ముందు సోనియాగాంధీ మీడియాతో మాట్లాడారు. సమాజంలో శాశ్వత విభజనను తీసుకొచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగానే వక్ఫ్ బిల్లును ఆమోదించినట్లు-గా వ్యాఖ్యానించారు. దిగువ సభలో బిల్లును బుల్డోజర్ చేశారని చెప్పారు. అలాగే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కూడా రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేందుకే సభలోకి తీసుకొస్తున్నారని సోనియాగాంధీ ధ్వజమెత్తారు. మోదీ నిర్ణయాలు కారణంగా దేశం అగాధంలోకి నెట్టబడుతోందని.. ఈ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగం కాగితంపైనే ఉంటుంది.. అందుకే దాన్ని బుల్డోజర్ చేయడమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. న్యాయం కోసం ఎంపీలంతా కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇక పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదని.. తరచుగా గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించింది. బుధవారం బిల్లుపై పార్లమెంట్‌లో వాడీవేడీగా చర్చ జరిగింది. దాదాపు 12 గంటల పాటు- అధికార-ప్రతిపక్ష సభ్యులు ప్రసంగించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత బిల్లు ఆమోదం కోసం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా ఓటింగ్ పడడంతో ఆమోదం పొందింది. బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు-వేయగా.. 232 మంది సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. ఇక గురువారం ఈ బిల్లు రాజ్యసభకు రానుంది. ఇక్కడ కూడా దాదాపు 8 గంటల పాటు-చర్చ జరగనుంది. వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేసేలా ఈ కొత్త బిల్లును కేంద్రం తీసుకొచ్చింది. ఈమేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లుప్రభుత్వ వర్గాలు చెప్పాయి. ఈ బిల్లును గతేడాది ఆగస్టులోనే కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అప్పుడు దీనిపై విపక్షాల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత రావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- (జేపీసీ) పరిశీలనకు పంపింది. ఈ కమిటీ పలు ప్రతిపాదనలతో బిల్లుకు ఆమోదం తెలిపింది.

# గచ్చీబౌలి భూములపై ప్రభుత్వానికి షాక్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ ప్రభుత్వాన్ని జస్టిస్ గవాయ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఇది చాలా తీవ్రమైన అంశమని మండిపడింది. విచారణ సందర్భంగా తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన మధ్యంతర నివేదికను ఉన్నత న్యాయస్థానం పరిశీలించింది. అలాగే మీడియా, పత్రికల్లో వచ్చిన కథనాలను సైతం జస్టిస్ గవాయ్ ధర్మాసనం ముందు అమికస్ క్యూరీ పరమేశ్వర్ ఉంచగా.. వాటినీ పరిశీలించింది. కాగా, ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సుప్రీంకోర్టు ప్రతివాదిగా చేర్చింది. ఇంత అత్యవసరంగా భూముల్లో చెట్లు- తొలగించి పనులు చేపట్టాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించింది. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం గత నెల 15న నియమించిన కమిటీలోని అధికారులు సైతం సమాధానం చెప్పాలని హుకుం జారీ చేసింది. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత బాధ్యత వహించాల్సి ఉంటు-ందని తెలిపింది. ఒకవేళ ఇది అటవీ ప్రాంతం కాకపోయినా.. చెట్లు కొట్టేసే ముందు సీఈసీ అనుమతి తీసుకున్నారా? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. హైకోర్టు రిజిస్ట్రార్ పంపిన నివేదికలోని ఫొటోలు చూసి అక్కడి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని చెప్పింది. వందల కొద్దీ యంత్రాలు మోహరించాల్సిన అగత్యం ఏంటో అర్థం కావడం లేదని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం చేపట్టిన పనులపై స్టే విధించింది ఉన్నత న్యాయస్థానం. అయితే సుప్రీంకోర్టు తీర్పుపై హెచ్‌సీయూ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భూముల వ్యవహారంలో తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తగ్గాలంటూ డిమాండ్ చేస్తున్నారు. గో బ్యాక్ పోలీస్ అంటూ నినాదాలు చేస్తున్నారు. భారీ వర్షంలోనూ నిరసనలు తెలుపుతున్నారు. విద్యార్థుల నినాదాలతో యూనివర్శిటీ ప్రాంగణం దద్దరిల్లుతోంది.


# పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల సీఎం అసెంబ్లీలో మాట్లాడిన మాటలను కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది మరోసారి ప్రస్తావించారు. తెలంగాణలో ఉప ఎన్నికలు రావని, స్పీకర్ తరపున కూడా చెపుతున్నా అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను న్యాయవాది ప్రస్తావించారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచి అయినా రక్షణ ఉంటుందని వ్యాఖ్యానిం చారని న్యాయవాది అన్నారు. దీంతో ముఖ్యమ ంత్రి కనీసం స్వీయ నియంత్రణ పాటించలేరా అని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. గతంలో కూడా ఇలాంటి ఘటనే జరిగిందని, ఆ తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా అని జస్టిస్ గవాయ్ అన్నారు. దీంతో అభిషేక్ మను సింఘ్వి మాట్లాడుతూ ప్రతిపక్షం నుంచి అంతకు మించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. ఇప్పుడు అవన్నీ అప్రస్తుతం అని ధర్మాసనం పక్కన పెట్టింది. సీఎం మాటలు కోర్టు దిక్కారం కింద తీసుకోవాల్సి వస్తుందని జస్టిస్ గవాయ్ అన్నారు. మేము సంయమనం పాటిస్తున్నామని, మిగతా రెండు వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. స్పీకర్‌కు పిర్యాదు చేసిన తర్వాత కోర్టులో కేసులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని చూసారని సింఘ్వి అన్నారు. సింగిల్ జడ్జి ఇచ్చిన సూచనలను సానుకూలంగా తీసుకుని ఉంటే కేసు ఇక్కడివరకు వచ్చేది కాదని జస్టిస్ గవాయ్ అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసి విచారణకు వచ్చిన తర్వాతే నోటీసులు ఇచ్చారని గవాయ్ అన్నారు.మణిపూర్ వ్యవహారం, రాణా కేసుతో పాటు మరికొన్ని అంశాలను అభిషేక్ సింఘ్వి కోర్టుకు వివరిస్తూ వాదనలు ముగించారు. అభిషేక్ మను సింఘ్వి వాదనలు ముగియడంతో.. పిటీషనర్ల తరపున కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది ఆర్యామ సుందరం మరోసారి చివరి వాదనలు వినిపించారు. మహారాష్ట్ర వ్యవహారం సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ నిర్ణయంపై సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలు ఇచ్చిందన్నారు. స్పీకర్‌కు తగిన ఆదేశాలు ఇవ్వడానికి సుప్రీంకోర్టుకు అన్ని అధికారాలు ఉన్నాయన్నారు. సుభాష్ దేశాయ్ కేసులో స్పీకర్ తప్పక తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని రాజ్యాంగ ధర్మాసనం తీర్పులో పేర్కొందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. జనవరిలో సుప్రీంకోర్టు విచారణ ప్రారంభించాక స్పీకర్ నోటీసులు ఇచ్చారని, మూడు వారాలు సమయం ఇచ్చారని, ఆ మూడు వారాల సమయం కూడా పూర్తి అయిందని న్యాయవాది ఆర్యామ సుందరం అన్నారు. నోటీసులు పంపిన సమాచారం కూడా ప్రతిపక్ష నేతకు ఇవ్వలేదని న్యాయవాది పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు మరోసారి ప్రస్తావించారు. దీనిపై న్యాయవాది ముకుల్ రోహత్గీ అభ్యంతరం చెప్పారు. ధర్మాసనం కూడా తాము ఆ విషయంలోకి వెళ్లడం లేదని స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ పిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణ సుప్రీంకోర్టులో ముగిసింది. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది. అయితే 8 వారాల్లోగా తీర్పు ఇవ్వాలని సుప్రీం కోర్టును న్యాయవాది ఆర్యమ సుందరం కోరారు.

# శోభాయాత్రను శాంతియుతంగా జరుపుకోవాలి

**● హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్**



**హైదరాబాద్,ఏప్రిల్3(తెలుగు వెలుగు):** శ్రీరామనవమి సందర్భంగా 6వ తేదీన నిర్వహించే శోభాయాత్రను శాంతియుతంగా, సంతోషంగా జరుపుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. గురువారం శ్రీరామ శోభాయాత్ర కో ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కో ఆర్డినేషన్ కమిటీకి సీపీ సీవీ ఆనంద్ కీలక సూచనలు జారీ చేశారు. తారాం భాగ్ నుంచి శ్రీరామనవమి శోభాయాత్ర ప్రారంభం అవుతుందని అన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు శోభాయాత్ర ప్రారంభం అయ్యేలా నిర్వహకులు చూడాలని సూచించారు. శోభాయాత్రలో పెద్దపెద్ద డీజే శబ్దాలు లేకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శోభాయాత్రలో పాటలు వేరే వర్గాలను కించ పరిచేలా ఉండకూడదని సీపీ సీవీ ఆనంద్ చెప్పారు. శోభాయాత్రలో ఇబ్బంది లేకుండా రోడ్డుకు ఇరువైపులా వేదికలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. జాయింట్ కంట్రోల్ రూమ్ ఐసీసీసీలో ఏర్పాటు చేసి శోభాయాత్ర తీరును పర్యవేక్షిస్తామని చెప్పారు. శోభాయాత్ర దారులు చిన్నగా ఉంటాయని.. భారీ టస్కర్ వాహనాలు వెళ్లే అవకాశం ఉండదని సీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. అందుకే టస్కర్ వాహనంతో ముందు ట్రయల్స్ నిర్వహించాలని సూచించారు. విగ్రహాల ఎత్తు కూడా చిన్నగా ఉండేలా చూసుకోవాలని సలహా ఇచ్చారు. డ్రోన్స్ ఎగుర వేయాలి అంటే ముందుగా తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు. డీజే సౌండ్‌తో అనర్థాలు ఎక్కువగా జరుగుతున్నాయని.. శోభాయాత్రలో డీజే సౌండ్స్ తక్కువగా ఉండేలా చూడాలని అన్నారు.24 గంటలు కరెంట్, బ్యాక్ అప్ కోసం జనరేటర్‌లు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆర్టీసీ నుంచి డ్రైవర్లు, కండక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రసాదాల వితరణ కేంద్రాలను శోభాయాత్రకు అడ్డు లేకుండా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. శోభాయాత్రకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విజయవంతం చేయడానికి అన్ని ప్రభుత్వ విభాగాలు చర్యలు తీసుకోవాలని సీపీ సీవీ ఆనంద్ సూచించారు.

# బిసి గర్జనకు రాహుల్ వస్తాడని చెప్పలేదు

(మొదటి పేజీ తరువాయి)

చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అవి నిరూపిం చగలమని మహేష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమణకు గురైన వాటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు హైడ్రా తీసుకువచ్చామని వివరించారు. తెలం గాణ అభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీ అడ్డుపడు తున్నాయని మహేష్ గౌడ్ విమర్శించారు. ప్రభు త్వం తీసుకుంటున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఈ రెండు పార్టీలే ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ భూముల నుంచే మై హోమ్‌కు వంద అడుగుల రోడ్డు అనుమతి ఎలా ఇచ్చారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఇదే ఎలా జరిగిందో తమకు అనుమానం ఉందని, దానిపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు. మూడేళ్లలో మేము అధికారంలోకి వస్తామని కేటీ-ఆర్ పగటి కలలు కంటు-న్నాడు అంటూ మహేష్ గౌడ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నదని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు తిరిగి అవకాశం కల్పిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుతం జరగాల్సిన మంత్రివర్గ విస్తరణలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# రాష్ట్రంలో పలు చోట్ల వర్షం

(మొదటి పేజీ తరువాయి)

పొలాల్లో కూలి పనులు చేస్తుండగా పిడుగుపడి సుంకరి సైదమ్మ, వీరమ్మ అనే కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా సుంకరి లక్ష్మమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొని ఉన్నాయి. గత కొన్ని రోజులుగా ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న హైదరాబాద్ నగరవాసులను వరుణుడు పలకరించాడు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాలో వర్షం కురిసింది. దీంతో నగర వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. హిమయత్‌నగర్, కోఠి, అమీర్‌పేట, బోరబండ, జూబ్లీహిల్స్, ఎల్బీనగర్, హయత్‌నగర్, మేడ్చల్, విద్యానగర్, కోఠి, అబిడ్స్ తదితర ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఖైరతాబాద్‌లోని మెర్క్యూరీ హోటల్ వద్ద ఓ కారుపై చెట్టు కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు సురక్షితంగా బయటపడ్డారు. అకాల వర్షంతో హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. రాష్ట్ర సచివాలయం ముందుభాగం చెరువును తలపిస్తోంది. ఛార్మినార్‌లోని ఓ మినార్‌పై నుంచి కొంత మట్టి కిందపడింది. ఈ ఘటనలో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. వివిధ చోట్ల రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మలక్‌పేట వంతెన వద్ద వరదనీరు నిలిచిపోయింది. రాజ్‌భవన్ రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. తెలుగుతల్లి ఫ్లైఓవర్ కింద భారీగా నీరు చేరింది. పలుచోట్లు- చెట్లు- కూలిపోయాయి. స్తంభాలు ఒరిగిపోయాయి. ఖైరతాబాద్- పంజాగుట్ట మధ్య వాహనాల రాకపోకు నిలిచిపోయాయి. హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు పడుతున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షం, ఈదురుగాలులతో రాజధాని హైదరాబాద్ నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. అన్ని శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్ ను ముఖ్యమంత్రి ఆదేశించారు. లోతట్టు- ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్ల పై నీటి నిల్వలు లేకుండా ట్రాఫిక్ సమస్య, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, విభాగాలు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యను సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేసి వాహనదారులు త్వరగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది చేపట్టే సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు, అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. ఉపరితల ఆవర్తన ప్రభావంతో హైదరాబాద్ లో ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. జీహెచ్ ఎంసీ పరిధిలోని ఆరు జోన్లలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎర్రమంజిల్ ప్రాంతంలో చెట్టు- కూలడంతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ ఐఆర్టి టీమ్స్ వాటిని క్లియర్ చేసింది. సెక్రటేరియట్, రాజ్ భవన్ రోడ్, మసబ్ ట్యాంక్ పరిసర ప్రాంతాలతో పాటు- నగరంలో ఉన్న వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు వెంట వెంటనే నీటిని తొలగించాలని ఆదేశించారు. ప్రధాన రోడ్లపై వరద ప్రభావం వల్ల ట్రాఫిక్ ఏర్పడిందని అరగంటలోపు వాటర్ క్లియర్ చేస్తామని అధికారులు తెలిపారు. డ్రైనేజీ పొంగిపొర్లకుండా రఫూశి జెట్టింగ్ మిషన్స్ ద్వారా అరికడుతున్నారు. పోలీస్, జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, విద్యుత్ అధికారులు సమన్వయం చేసుకొని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం, 04 ఏప్రిల్ 2025





## కూకట్పల్లిలో సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ ప్రభుత్వం నూతనంగా పంపిణీ చేస్తున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం లో భాగంగా కూకట్పల్లిలోని పౌరసరఫరాల శాఖ పంపిణి కేంద్రంలో కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కురుమయ్య గారి నవీన్ కుమార్ లు గురువారం వినియోగదారులకు పంపిణీ చేశారు. కూకట్పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, డిసిఎస్ఓ, ఏసిఎస్ఓ అధికారులు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

## వెంకటపాపయ్య నగర్లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాదయాత్ర...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటపాపయ్య నగర్ లో డ్రైనేజ్ , రోడ్లకు సంబంధించి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ వెంకటపాపయ్య నగర్లో ఎ.ఇ శ్రావణి, కాలనీ వాసులతో కలిసి గురువారం పాదయాత్ర చేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వెంకటపాపయ్య నగర్ కాలనీలో కొంతమేర డ్రైనేజీ లైన్, డ్రైనేజీ లైన్ పూర్తయిన సీసీ రోడ్లకు ప్యాచ్ వర్క్ పనులు పూర్తిచేయవలసి ఉంద నీ కాబట్టి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో పనులు పూర్తిచేస్తామని కాలనీ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు నాగేశ్వరరావు, జూపల్లి జనార్దన్ రావు, దేవేందర్ రావు, నరసింహులు, జీవన్ రెడ్డి, విక్కీ, ఎల్లయ్య, వెంకటస్వామి గౌడ్, అశోక్, వెంకట్ రెడ్డి, అంకంరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకలకు హాజరైన జనసేన నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన మూసాపేట్ వాసి నవీన్ గౌడ్ ఆహ్వానం మేరకు వారి గృహప్రవేశ పూజా కార్యక్రమము లకు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ హాజరై తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. జనసేన నాయకులు భోగాది వెంకటేశ్వరరావు, కొల్లా శంకర్, పాదం సూర్యా, పులగం సుబ్బు, బిజెపి నాయకులు వినోద్, వీర మహిళ యాళ్ళ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడి జనార్దన్ పుట్టినరోజు వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ మరియు పొలిట్ బ్యూరో సభ్యులు టిడి జనార్ధన్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొడాలిరవి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## వ్యవసాయ మార్కెట్ చేర్మెన్ పదవి మాదిగ సామజిక వర్గానికి కేటాయించాలి

● తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి ఏప్రిల్ 03:** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిదిలోని తడ్కల్ క్లస్టర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లాల్ కుమార్,నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్గా మాదిగ సామాజిక వర్గానికే కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ తడ్కల్ క్లస్టర్ అధ్యక్షులు మాట్లాడుతూ గతంలో గడచిన అనేక సంవత్సరాలుగా ఉన్నత స్థాయి కుల సముదాయాలకు వ్యవసాయ మార్కెట్ చైర్మన్గా నియమించి,మాదిగ సామాజిక వర్గానికి విస్మరించారని మండిపడ్డారు నామినేటెడ్ పోస్టులతో మొదలుకొని వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ వరకు మాదిగ సామాజిక వర్గానికి చోటు కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మాదిగ సామాజిక వర్గానికి అనాది కాలం నుంచి ఓట్ల కొరకు మాత్రమే ఉపయోగించుకుంటున్నారు కానీ,మాదిగ సామాజిక వర్గ సభ్యులకు ఎటువంటి పదవులు కల్పించే ప్రయత్నం గత ప్రభుత్వం పట్టించుకోలేదని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వ ఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్,అధికారం చేపట్టి 16 నెలలు గడుస్తున్న మాదిగ సామాజిక వర్గానికి పట్టించుకునే పాపాన పోలేదని మండిపడ్డారు.ఇప్పటికైనా మాదిగలకు ఖేడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా మాదిగలకు నియుక్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.లేనియెడల 20వేల డప్పులతో ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ విషయంపై చొరవ తీసుకోకా ఆశ మాసిగా వదిలేస్తే రాబోయే స్థానిక ఎన్నికల్లో మాదిగ సామాజిక వర్గం సత్తా చూపిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యాయులు అంజయ్య ఎర్రోళ్ల.మొగులయ్య,ఎర్రోళ్ల.చిన్న సాయిలు,మేత్రి సాయిలు,ఎర్రోళ్ల జైపాల్,ఎర్రోళ్ల.డేవిడ్,ఘనపూర్ మేత్రి.సాయిలు,ఎర్రోళ్ల.రాజశేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి అధికారులతో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సమీక్ష సమావేశం...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో కలిసి మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా నియోజకవర్గంలోని చెరువులు, నాళాల అభివృద్ధికి సంబంధించి గతంలో నిధులు మంజూరయ్యి పనులు ప్రారంభించిన వాటిని త్వరితగతిని పూర్తిచేసే విధంగా చర్చించారు. అలాగే రాబోయే వర్షాకాలం దృష్ట్యా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకునే విధంగా ఉండాలని చర్చించారు. ముఖ్యంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా నియోజకవర్గంలోని తొమ్మిది చెరువులు నాళాలు అభివృద్ధి చేసేటప్పుడు వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఇందులో భాగంగా సున్నం చెరువుకు కల్వర్టు నిర్మించాలని అక్కడున్న స్థానికులకు సరైన ఏర్పాట్లు చూడాలని సూచించారు. అలాగే ఐడియల్ చెరువు నుంచి కూకట్పల్లి డిపో వరకు నాలా అభివృద్ధి పనులను పర్యవేక్షించి దానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఫతేనగర్ లోని దీన్ దయాల్ నగర్ నాలా వద్ద అక్కడ నిరుపేదలకు ఇబ్బంది లేకుండా స్థలాన్ని సేకరించి కల్వర్టు నిర్మాణ పనులు కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. బోయిన్పల్లి అస్మత్ పేట చెరువుకు సంబంధించి రోడ్డు నిర్మాణం చేపట్టి చెరువుసుందరీకరణం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉండే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా టిడిఆర్ విషయంలో కానీ ,స్థల సేకరణ విషయంలో కానీ సమస్యలు తలెత్తకుండా అన్ని విభాగాలు మరియు సంబంధిత ఓనర్లతో చర్చించి పనులు చేపట్టాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దిన్, పండాల సతీష్ గౌడ్ , ముద్దమ్ నరసింహ యాదవ్ ,పగుడాల శిరీష బాబురావు ,మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ ,మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసిద్దీన్, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్, హెచ్ఎండిఏ , ఎస్ ఎన్ డి పి, టౌన్ ప్లానింగ్,రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## రాజారాంతాండలో సన్న బియ్యం పంపిణి చేసిన కాంగ్రెస్ నాయకులు

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి ఏప్రిల్ 03:** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని రాజారాంతాండ లో గురువారం రోజున నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆదేశానుసారముగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపటుతున్నా సన్న బియ్యన్ని లబ్ధిదారులకు తాజా మాజీ సర్పంచ్ పల్లవి పర్శురామ్.మాజీ ఉప సర్పంచ్ ముంగిలాల్, మాజీ సర్పంచ్ ఖిరునాయక్, డీలర్ రవీందర్ ఆధ్వర్యంలో సన్నబియ్యం లబ్ధిదారులకు పంపిణి చేయడం జరిగింది. తాజా మాజీ సర్పంచ్ పల్లవి పర్శురామ్ మాట్లాడుతు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యం నూతన సంవత్సరం (ఉగాది )కానుకగా ఇవ్వడం సంతోషమని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ జాదవ్ రవీందర్ తో పాటు తాజా మాజీ సర్పంచ్ లు పల్లవి పర్శురామ్, ఖిరు నాయక్ ఉప సర్పంచ్ ముంగిలాల్ లక్ష్మణ్ మనిరామ్, నాందేవ్, ధుమ,జాదవ్ బాబుసింగ్ కిషన్, బాబుసింగ్, రాంకిషన్, బల్దేవ్, రాజు, రవీందర్, సురేష్, సదాశింగ్, భీమా, రాథోడ్, రవీందర్. శంకర్, అశోక్, గోపాల్,తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు



## శ్రీరామనవమి వేడుకల సందర్భంగా కూకట్పల్లి రామాలయంలో సమీక్షా సమావేశం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఈనెల 6 వతేదీన శ్రీరామనవమి సందర్భంగా కూకట్పల్లి రామాలయంలో శ్రీరామనవమి ఏర్పాట్లుకు సంబంధించి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ అన్ని విభాగాల అధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ శాంతిభద్రతల విషయంలో, ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా ఎక్కడికి అక్కడ సూచి బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలకు ముందే తెలిపే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులకు, శాంతిభద్రతల విభాగం అధికారులకు తెలిపారు. అలాగే శానిటేషన్ విషయంలో, వేసవి తాపం పెరిగిన కారణంగా మంచినీరు ప్రతి ఒక్కరికి అందేటట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. నాలుగవ తేదీ నుంచి ఆలయాన్ని విద్యుత్ దీప అలంకరణతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దాలని తగిన ఏర్పాట్లు చేయాలని ఆలయ ఈవో ,చైర్మన్ లకు సూచనలు చేశారు. వచ్చిన భక్తులకు భోజన ఏర్పాట్లు ప్రసాదం అందేలా అలాగే ఎంతమంది వచ్చినా ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. దాదాపు 436 ఏళ్ల చరిత్ర గల ఈ కూకట్పల్లి రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడునని భక్తులందరూ కూడా ఈ వేడుకలకు విచ్చేసి ఆ సీతారామ చంద్రుల కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, మాధవరం రోజా దేవి రంగారావు, మాజీ కార్పొరేటర్లు మాధవరం రంగారావు , పగుడాల బాబురావు ,చైర్మన్ తులసిరావు ఆలయ ఈవో ఆంజనేయులు, ఆలయ స్తపతి వల్లి నాయకం, కూకట్పల్లి శివాలయం మాజీ చైర్మన్ సూర్యారావు. ఆలయ సిబ్బంది శానిటేషన్ శాంతిభద్రతలు, ట్రాఫిక్, జిహెచ్ఎంసి, వాటర్ వర్క్స్ అధికారులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా కూకట్పల్లి రామాలయం రోడ్డు 5, 6 తేదీలలో మూసివేత...

● కూకట్పల్లి ప్రజలు వాహనదారులు సహకరించండి: ఆలయ ఈవో ఆంజనేయులు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లిలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని ఈనెల 5,6 తేదీలలో రామాలయం రోడ్డును పూర్తిగా మూసివేస్తున్నామని కూకట్పల్లి వాసులు,స్థానిక ప్రజలు, వాహనదారులు సహకరించాలని ఆలయ ఈవో ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఏటా ఎంతో వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కళ్యాణం ఉత్సవ వేడుకల సందర్భంగా ఆలయ ప్రాంగణం తో పాటు పరిసర ప్రాంతాలలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. రామాలయం నుండి వెళ్లే దారి నుండి కాకుండా ఇతర దారుల నుండి ఆటోవాలాలు స్థానికులు రాకపోకలు సాగించి వేడుకలు సజావుగా సాగేందుకు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

## పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలను సాక్షాధారాలతో సహా బయట పెడతాం: కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను సాక్షాధారాలతో సహా బయట పెడతామని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హెచ్చరించారు. హెచ్సీయూ భూమి వివాదం పై బిఆర్ఎస్, బిజెపి విధానాలపై కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హెచ్సీయూ భూముల వివాదాన్ని విద్యార్థులను ముందు పెట్టి రాజకీయాలకు వాడుకుంటున్నారని ఆయన ధ్వజమెత్తారు. కూకట్పల్లి శాసనసభ్యుడు మాధవరం కృష్ణారావు హెచ్ సి యు భూములపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సీఎం ముఖ్యమంత్రిని విమర్శించడంపై ఆయన ఘాటుగా స్పందించారు. దొంగే దొంగ అన్నట్లు కృష్ణారావు తీరు ఉందన్నారు. గత 1%శీ% ఏళ్లలో కూకట్పల్లి నియోజకవర్గంలో చెరువులు కుంటలు శిఖం భూములు చివరకు నాలాలను సైతం వదలకుండా కబ్జా చేసాడని వీటన్నింటి వ్యవహారం బయటకు తీస్తామని ఎమ్మెల్యే తీరును ఎండగడతామని రమేష్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత ప్రభుత్వానికి చెందిన ప్రతి ఇంచ్ భూమిని కాపాడుకుంటున్నామని హౌసింగ్ బోర్డ్ కు చెందిన ప్రతి కాళీ స్థలానికి ఫెన్సింగ్ వేస్తున్నామన్నారు. యూనివర్సిటీ కి చెందిన ఒక అడుగు భూమి కూడా ప్రభుత్వం తీసుకోదని విద్యార్థులు ఆందోళన విరమించాలని సూచించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమం పేరుతో 1200 మంది విద్యార్థులను బలిగొన్న చరిత్ర బిఆర్ఎస్ ది అని ఇప్పుడు కూడా హెచ్సీయూ విద్యార్థులను రాజకీయంగా వాడుకోవాలని చూస్తోందన్నారు. ప్రజా సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం 16 గంటలు పనిచేస్తున్నారని పలు సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించారన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం, స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతకు శిక్షణ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కేసీఆర్ చెప్పిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు రేషన్ కార్డులు ఇతర సంక్షేమ కార్యక్రమాలు కేవలం నోటిమాటలకే పరిమితమయ్యాయని రమేష్ విమర్శించారు. సన్న బియ్యం తో పాటు మరో 9 నిత్యావసర వస్తువుల కిట్ ను ప్రజలకు త్వరలోనే అందించనున్నట్లు ఆయన తెలిపారు. బిఆర్ఎస్ కు ఇక భవిష్యత్తులో పుట్టగతులు ఉండబోవన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల నాగిరెడ్డి , తూము వేణు , లక్ష్మయ్య, దండగుల యాదగిరి, పుష్ప రెడ్డి ,గోపిశెట్టి రాఘవేంద్ర, కుక్కల రమేష్, మేకల రమేష్, మధు గౌడ్, ఐజాచ్ ,శివ చౌదరి, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.





జిన్నారం మండలం తాజా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ గారు ఈరోజు వావిలాల పీర్వాద్ చెరువు కట్ట పనులను ప్రారంభించడం జరిగింది అలాగే పంచాయతీరాజ్ DE, మరియు AE మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

## హైజాక్స్ ఆయుర్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లీ బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని ఎం.ఐ.జిలో డాక్టర్ ఎన్.నాగరాజు యొక్క హైజాక్స్ ఆయుర్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవంలో వారి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. హాస్పిటల్ యాజమాన్యం వారి ఆహ్వానాన్ని మన్నించి ప్రారంభోత్సవానికి విచ్చేసినందుకు వడ్డేపల్లికి స్వాగతం పలికి ఘనంగా సన్మానిం చారు. వడ్డేపల్లి రాజేశ్వరరావు హాస్పిటల్లో అందించే వైద్య సేవల గురించి అడిగి తెలుసుకుని హైజాక్స్ ఆయుర్వేదిక్ హాస్పిటల్ వారి సేవలను ఈ ప్రాంత ప్రజలతో పాటు దూర ప్రాంతాల నుం డి వచ్చే వారు కూడ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే పేషెంట్లకు మంచి వైద్య సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని డాక్టర్ నాగరాజు కి ధన్యవాదాలు తెలియజేశారు.

## నూతన క్లినిక్ ప్రారంభం వేడుకల్లో పాల్గొన్నా డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి ఏప్రిల్ 03:** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో డా చంద్రశేఖర్ గారి నూతన క్లినిక్ ఓపెనింగ్ లో పాల్గొన డిసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని నూతన క్లినిక్ డాక్టర్ శేఖర్‌కి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలకు అందు బాటులో ఉండి మెరుగైన వైద్యం అందిచాలని వారు తెలిపారు. వారితో మనోజ్ పాటిల్ భూమ్ రెడ్డి. చంద్ర రెడ్డి. కుర్తె శ్రీనివాస్ రెడ్డి లక్ష్మణ్ జైరాజ్ పర్శురామ్ రవీందర్‌లు పాల్గొన్నారు

## లక్ష్మిమాత విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్నా డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి కంగ్టి ఏప్రిల్ 03:** నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని దామర గిద్దా గ్రామం లో విగ్రహ ప్రతిష్టలో పాల్గోని లక్ష్మి మాత పూజ నిర్వహించి ఆశీస్సులు పొందిన డిసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని నూతన విగ్రహం ప్రతిష్ట చేసిన గ్రామస్తులకు వారి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు వారితో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా వారు మనోహర్ పాటిల్. జ్ఞానేశ్వర్ పాటిల్ జైరాజ్ పర్శురామ్ అశోక్ రావు. మారుతీ. దత్తు రావు.రవీందర్. హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెస్ అనుగ్రహం.. అదిగో.. ఇందిరమ్మ గృహం..

- అప్పారెడ్డి గూడ గ్రామానికి 48 ఇండ్ల మంజూరు..
- బేస్మెంట్ లెవల్ కు 22 ఇళ్లు శరవేగంగా కొనసాగుతున్న పనులు
- పరిశీలించిన మాజీ ఉప సర్పంచ్ సీతారాం..
- త్వరలోనే లబ్ధిదారులకు అందిస్తామని వెల్లడి..







ఇందిరమ్మ రాజ్యం వచ్చింది.. మొత్తానికి నిరుపేదలకు ఇంటి వెలుగులు తెచ్చింది.. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి నిరుపేదలకు సొంతింటి కలలు నెరవేర్చడంలో ముందున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విడత కూడా గ్రామీణ ప్రాంతాలలో ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఒక్కో గ్రామంలో తొలివిడతగా 30 నుంచి 40 శాతం మందికి ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తున్నారు. నందిగామ మండలం అప్పారెడ్డి గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 131 మంది దరఖాస్తు చేసుకోగా ఇందులో 48 లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది. అంతేకాకుండా వెంటనే ఇంటి పనులను కూడా ప్రారంభించారు. గ్రామంలో ప్రస్తుతం 22 ఇండ్లు బేస్మెంట్ లెవల్ కు చేరుకున్నాయి. దీనితో లబ్ధిదారుల నుంచి సంతోషం వ్యక్తం అవుతుంది. ఇది కేవలం తొలివిడత మాత్రమేనని, త్వరలోనే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఇంతకుముందే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానికంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి కేటాయించిన ఇండ్ల పనులు మాత్రం శరవేగంగా కొనసాగుతున్నాయి.

**అందరికీ ఇల్లు..** అర్హులైన అందరికీ ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా ఈ విషయంలో పట్టుదలతో ఉన్నారని మాజీ ఉప సర్పంచ్ సీతారాం అన్నారు. గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా ఇళ్ళ నిర్మాణం పనులు కొనసాగిస్తున్నట్లు ఆయన వివరించారు. త్వరలోనే ఇళ్ల నిర్మాణాలు పూర్తయితాయని వివరించారు. గ్రామంలోనే కాకుండా నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన గ్రామాలన్నింటిలోనూ పనులు కొనసాగుతున్నాయి. ఎంతో కాలంగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల్లో అత్యంత పేదలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ లబ్ధిదారులుగా ఎంపిక చేస్తున్నారు. ప్రస్తుతం ఎంపిక చేసిన వారికి మాత్రమే కాకుండా త్వరలోనే అనర్హులను మినహాయిస్తే దరఖాస్తుదారులందరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే అవకాశం ఉంది.

**లబ్ధిదారులు వీరే..** ఇందిరమ్మ ఇంటికి సంబంధించి నందిగామ మండలం అప్పారెడ్డి గూడ గ్రామంలో లబ్ధిదారుల వివరాలు ఇవి.. వడ్ల శివలీల చాకలి లక్ష్మి, కమ్మరి మంజుల వడ్ల సురేఖ, బండి సుకన్య, చాకలి లక్మమ్మ, రామన్నగరి రేణుక చాకలి కృష్ణయ్య, రామన్న గారీ యాదయ్య, గౌసియ బేగం,కావాలి శ్రావణి, చేవెళ్ల అశోక్, ప్యారా సాని పార్వతమ్మ, బాలామని, సంటి జయమ్మ తదితరులు ఇంటి పనులను ముమ్మరంగా ప్రారంభించారు.

## సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు హెచ్‌సీయూలో హైకోర్టు రిజిస్ట్రార్ పర్యటన

- రిజిస్ట్రార్ రావడంతో బారికేడ్లు తొలగింపు
- జేసీబీల పని నిలుపుదల
- రిజిస్ట్రార్ వెళ్లిపోయాక మళ్ళీ యథాస్థితి
- బారీగా మోహరించిన పోలీసులు
- పోలీసుల వలయంలో విశ్వవిద్యాలయం.

**గచ్చిబౌలి :** ఇవాళ ఉదయం సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు హెచ్ సీయూ లో పర్యటించిన హైకోర్టు రిజిస్ట్రార్ దాదాపుగా ఐదు కిలోమీటర్లు కాలినడకన పర్యటించి మొత్తం వివరాలు సేకరించారు. అంతకు ముందు బారీగా బారికేడ్లతో విద్యార్థులను ఈస్ట్ క్యాంపస్ వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు రిజిస్ట్రార్ రాకతో వాటిని తొలగించారు, జే సీబీ లు సైతం మాయమయ్యాయి. రిజిస్ట్రార్ ను కలిసి విద్యార్థి సంఘాల నాయకులు , ప్రొఫెసర్లు కలిసి మొత్తం ప్రభుత్వం ధ్వంసం చేసిన ప్రదేశాన్ని చూపించారు. రిజిస్టర్ సైతం ఓపికగా అన్ని విషయాలను నోట్ చేసుకున్నారు. రిజిస్ట్రార్ వెళ్లగానే పోలీసులు తిరిగి ప్రదేశాన్ని చుట్టుముట్టి ఎవరిని వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇవాళ హైకోర్టు 7 వ తేదీ వరకు స్టే పొడిగించిన విషయం తెలిసిందే. మరోవైపు విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులు చేసిన పోరాటానికి ఫలితం లభించిందని పెద్ద ఎత్తున విద్యార్థులు క్యాంపస్ లో తమ వర్షాన్ని ప్రకటించారు. విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటం భవిష్యత్తు తరాలకు విద్యను అందించడంలో భాగంగా తమ పోరాటం ముందుకు వెళుతుందని తెలిపారు. ఇప్పటికిప్పుడు ఈ పోరాటం ద్వారా మరింత ఉత్సాహంతో తమ భూముల పరిరక్షణ కోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి ఉపాధ్యాయ నాన్ టీచింగ్ సంఘాలు చేసిన పోరాటం మరువలేనిదని వారు తెలిపారు. ఇక్కడ చదువు పూర్తయిన వెంటనే వేరే ప్రాంతాలకు వెళ్లిపోయే విద్యార్థులు ఈ ప్రాంతం మీద ఇ? ఇక్కడ చదువు పూర్తయిన వెంటనే వేరే ప్రాంతాలకు వెళ్లిపోయే విద్యార్థులు ఈ ప్రాంతం మీద ఇంత ప్రేమ పెంచుకోవడానికి తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఈ విశ్వవిద్యాలయం తమం కళ్ళముందే పాడైపోతుంటే చూడలేక విద్యార్థులకు ముందుకు కదిలిందని వారు గుర్తు చేశారు. ఇక్కడ ఎవరిపై కోపం కానీ దేశం కానీ లేదని కేవలం భవిష్యత్తు తరాలకు విద్య అందడం నాణ్యమైన విద్యతో దేశ భవిష్యత్తు బాగుపడుతుందని విద్యార్థి సంఘం నాయకులు గుర్తు చేశారు. తమ పోరాటాన్ని గుర్తించి తమకు మద్దతు తెలిపిన వివిధ సామాజిక రాజకీయ పార్టీలు సంఘాలు ఇతర వ్యక్తులకు వారు ధన్యవాదాలు తెలియజేశారు.

## మోకిల పోలీసుల విచారణకు హాజరైన మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



**తెలుగు వెలుగు ఏప్రిల్ 2 శంకర్ పల్లి:** మండలంలోని మోకిల పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరైన భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, గత సంవత్సరం మే 24వ తేదీన శంకర్ పల్లి మండలం లోని టంగు టూరు గ్రామంలో గల నా స్వంత 56 ఎకరాల భూమిని ఆక్రమించాడని భూమి యజమాని సామ దామోదర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన హాజరయ్యారు, మొదటిసారి వారం క్రితం శుక్రవారం రోజు మోకిల పోలీసుల ముం దు ఆయన విచారణకు హాజరు కాగా, వారం తిరగక ముందే మళ్లీ గురువారం విచారణ కు మోకిల పోలీసుల ముందు హాజరయ్యారు, మొకిల ఇన్స్పెక్టర్ వీరబాబు గౌడ్ ఆయనను విచారించారు,

## శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అన్యాక్రాంతం అవుతుంటే స్థానిక ఎమ్మెల్యే అరకిపూడి గాంధీ మౌనం...: సిందం శ్రీకాంత్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి, ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంపద సృష్టించడం చాతకాక ఇప్పుడు విలువైన సెంట్రల్ యూనివర్సిటీ భూముల మీద కన్నేసి, విలువైన భూములను అమ్మాలని చూడడం సిగ్గుచేటని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది సింధం శ్రీకాంత్ విమర్శించారు. యూనివర్సిటీ భూముల విక్రయాన్ని అడ్డుకోవడానికి నిరసన తెలుపుతున్న విద్యార్థులపై అమానుషంగా లాటి చార్జీలు చేసి కేసులు బనాయించడం కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనం అని విమర్శించారు. గతంలో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణి సంరక్షణ అంటూ ఉదరగొట్టే ఉపన్యాసాలు ఇచ్చినటు వంటి సీఎం రేవంత్ రెడ్డి కి ఇప్పుడు పర్యావరణ సంరక్షణ, వన్యప్రాణి పరిరక్షణ అనే విషయాలు గుర్తుకు లేవా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సంపద సృష్టించడం చేతకాక సెంట్రల్ యూనివర్సిటీ భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టి సొమ్ము చేసుకోవాలని చూస్తుందని విమర్శించారు. ఇదే పరిస్థితులు కొనసాగితే పర్యావరణ దెబ్బతిని రాబోయే రోజుల్లో ఢిల్లీ తరహా కాలుష్యం పెరిగి హైదరాబాద్ నగరంలో కూడా పీల్చడానికి స్వచ్ఛమైన గాలి కూడా కరువై ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఈ రకమైనటువంటి దుర్మార్గమైన చర్యలను మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇంత దుర్మార్గం తన నియోజకవర్గంలో జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ ఎందుకు మౌనం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. నిజంగా ఆయన బిఆర్ఎస్ పార్టీలోనే ఉంటే ఇకనైనా మనం వీడి ఎమ్మెల్యే గాంధీ టిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ప్రజల పక్షాన నిలబడాలని శ్రీకాంత్ డిమాండ్ చేశారు.

## సనాతన ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ సీ (SEA)ఆధ్వర్యంలో శ్రీ సీతరామ కళ్యాణం,ఉగాది పురస్కారాలు...

**టీపీసీసీ అధికార ప్రతినిధి, సీ (SEA) జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం...**





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి :** సనాతన ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ సీ (SEA)ఆధ్వర్యంలో వివిధ రంగాలలో అత్యుత్తమ సేవలు అందిస్తున్న ప్రముఖ వ్యక్తులకు సన్మానం ఏర్పాటు చేసినట్లు టీపీసీసీ అధికార ప్రతినిధి, సీ (SEA)జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. సనాతన ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ SEA ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ విశ్వావసు నామ ఉగాది పురస్కారాల 2025 ప్రధానోత్సవ బ్రోచర్ ని టీపీసీసీ అధికార ప్రతినిధి, SEAజాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం ఇందుమతి శ్రీరంగం దంపతులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యంశ్రీరంగం మాట్లాడుతూ ఈ నెల 5న ఉప్పల్ భాగయత్ లోని శ్రీరస్తు కన్వెన్షన్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హంపి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతీ స్వామీజీ వారి మంగళ శాసనాలతో స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో శ్రీ సీతారామ స్వామి వారి కల్యాణ మహోత్సవం జరుగుతుందని అనంతరం శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఉగాది వేడుకల సంబరాలు పురస్కరించుకొని బ్రాహ్మణ సమాజానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు, సామాజిక కార్యకర్తలు, డాక్టర్లు, ఇంజనీర్లు ఇతర రంగాలలో విజయం సాధించిన ప్రముఖ వ్యక్తులను సన్మానించనున్నారు. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ సోదరీసోదరమణులందరు పెద్ద ఎత్తున హాజరై ఉగాది పురస్కారాలు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉగాది పురస్కారల కన్వీనర్ ఆర్ సి మూర్తి, సీ వ్యవస్థాపకులు ముళ్లపూడి అమ్రిత్, సీ తెలంగాణ అధ్యక్షులు సాయి ప్రసాద్, సమన్వయకర్త శరన్ కండల, జాతీయ ప్రధానకార్యదర్శి శ్రీనివాస్ పీసపాటి, శ్రీరంగం ఫౌండేషన్ కో– చైర్‌పర్సన్ శ్రీమతి ఇందుమతి శ్రీరంగం, మహిళా విభాగం కార్యదర్శి శిరీష పుల్లే, రాజ్య లక్ష్మి యువజన విభాగంప్రధాన కార్యదర్శి గౌతమ్ వలివేటి, శశి హరి, పవన్, లక్ష్మి మోహన్ తదితలులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సన్న బియ్యం ఒక వరం: చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**తెలుగు వెలుగు మార్చి 2:** నిరుపేద కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు, గురువారం శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి కొత్త రేషన్ కార్డు లేక నిరుపేద ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్క నిరుపేదకు రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు, అలాగే ఆహార భద్రత కార్డు కలిగిన ప్రతి ఒక్క నిరుపేదకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, శంకర్పల్లి మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సా త విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాసేటి చంద్రమోహన్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్, తాసిల్దార్ సురేందర్, డిప్యూటీ తాసిల్దార్ బాలకృష్ణారెడ్డి, శంకర్పల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు జూలకంటి శ్వేత పాండురంగారెడ్డి, లక్ష్మమ్మరాంరెడ్డి, చంద్రమౌళి రఘునందన్ రెడ్డి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# దేవుడి పేరు చెప్పి ఓట్లడిగే మతతత్వ పార్టీతో రాజ్యాంగానికి నష్టం



**ఏర్గట్ల, ఏప్రిల్ 03( తెలుగు వెలుగు):** నిజామాబాద్ జిల్లాబిజెపి పార్టీ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి బడుగు బలహీన వర్గాల ప్రజలకు తీరని నష్టం కల్గించే దారిలో పయనిస్తుందని, బడుగు బల వర్గాల ప్రజలు చైతన్యవంతం గాక పొతే రిజర్వేషన్ తో పాటు బ్రతుకు మీద దెబ్బ పడుతుందని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రం ఏర్గట్ల లోని శ్రీ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ లో గురువారం జై బాపు, జై భీమ్, జై సంవధన్ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన ఎమ్మెల్సీ బాల్మూరి వెంకట్ మాట్లాడుతూ.. బడుగు బల హీనవర్గాల బ్రతుకు బాగు కోసం భారత రత్న డా. బి ఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను మతత్వ పార్టీ మార్చాలని చూస్తుందని, ప్రజల మధ్య కుల, మత కల్లోహాలు సృష్టించాలని చూస్తుందని అయన అన్నారు. మతత్వ పార్టీ వలన ఇప్పటికి దేశ ప్రజలు, బడుగు బలహీనల వర్గాల ప్రజలు తీవ్రంగా నష్ట పోయారని, ఇది ప్రతి ఒక్కరు తెలుసు కోవాలని అయన అన్నారు. అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం ద్వారానే మనకు చదువు, రిజర్వేషన్, ఉద్యోగలు లభిస్తున్నాయని అయన గుర్తుకు చేశారు. అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగం ను కాపాడు కోవాల్సిన బాధ్యతలు మన అందరి పైన ఉందని, లేక పోతే మన బిడ్డల భవిష్యత్తు పైన తీవ్రమైన నష్టం జరుగుతుందని అన్నారు. మండలంలోని తాళ్ల రాంపూర్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఆడేం గంగా ప్రసాద్ మాట్లాడుతూ..బాబాసాహెబ్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని ఆర్టికల్ తో సహా వివరించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంను వ్రాసి ముందుగా బీసీలకే రిజర్వేషన్ రాశారని, తరువాతనే ఎస్సీ,ఎస్టీ అగ్రవర్ణల్లో ని పేద ప్రజలకు రిజర్వేషన్ అందజేశారని కానీ రాజకీయ పార్టీలు వారి స్వార్థం కోసం అంబేద్కర్ ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్ రాశారని మిగతా వారికి అన్యాయం చేశారని బిసి ప్రజలను తప్పుదోవ పట్టించారని ఇది ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు శివన్న శివకుమార్ పార్టీ మండల అధ్యక్షు డు సోమదేవరెడ్డి, కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరిపల్లి లింగారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు దానం గంగ మోహన్ ,ఏర్గట్ల టౌన్ అధ్యక్షులు రెండ్ల రాజారెడ్డి పార్టీ,నాయకులు మునిరుద్దీన్ రేండ్ల రమేష్, ఆసి రెడ్డిహనుమత్ రెడ్డి,వెంకటరెడ్డి, షేక్ కరీం, బొర్రన్న, ఇరపట్నం భూమన్న, నజీర్, నందు,పాల్గొన్నారు.

# పాత్రికేయులందరు కలిసి కట్టుగా ఉండి సోదర భావంతో పనిచేయాలి

- పాత్రికేయులందరి అభిప్రాయం మేరకే డివిజన్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు
- ప్రెస్ క్లబ్ త్వరలోనే అధికారికంగా ప్రారంభం
- మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోతుకూరి శ్రీనివాస్

**మంథని:ఏప్రిల్ 3:** మంథని పట్టణంలోని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు మోత్కూరీ శ్రీనివాస్ అధ్యక్షతన అత్యావసర సమావేశం ఏర్పాటు చేసి నాలుగు మండలాలకు సంబందించిన పాత్రికేయులని కలుపుకొని డివిజన్ ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ డివిజన్ లో ఉన్న పాత్రికేయుల యొక్క సమస్యలు,హక్కులను సాధించుకోవడానికి క్లబ్బు దోహద పడుతుందన్నారు.ప్రెస్ క్లబ్ అందరికి ఆదర్శంగా ఉండాలని,వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలకు తావు లేకుండా డివిజన్ లో ఉన్నటువంటి పాత్రికేయులు అందరి కోరిక మేరకు ఈ డివిజన్ క్లబ్ ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు.త్వరలోనే ప్రెస్ క్లబ్ అధికారికంగా ప్రారంభోత్సవం జరుగుతుందని,ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు మహావాది సతీష్ కుమార్ ప్రెస్ క్లబ్ లో సభ్యత్వం స్వీకరించారు.సభ్యత్వ రసీదును వారికి అందించి సతీష్ కు సభ్యులందరూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలోసహాయ కార్యదర్శి మాదరబోయిన కిషన్, మంథని డివిజన్ పాత్రికేయులు చిలివేరి మహేందర్,పిఎస్ అశోకన్, రామడుగు శ్రీనివాస్,చేరాల రవీందర్,మాదేశీశ్రావణ్ కుమార్,నాంపల్లి శ్రీనివాస్, సుభాన్,శంకర్,దాసరి రమేష్, మంథని లక్ష్మన్,అసంపల్లి స్వామి తో పాటు డివిజన్ పాత్రికేయులందరూ పాల్గొన్నారు

# మాతా శిశు ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- త్వరలో నవ జాత శిశు కేంద్రం ప్రారంభం

**పెద్దపల్లి:** త్వరలోనే పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రిలో నవ జాత శిశు కేంద్రం ప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం పెద్దపల్లి పట్టణంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని తనిఖీ చేశారు. మాత శిశు సంరక్షణ కేంద్రంలో నవజాత శిశు కేంద్రం ఏర్పాటుకు వచ్చిన పరికరాలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఐఓసిఎల్ సంస్థ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) క్రింద వార్మర్స్ ,డబుల్ సర్ఫర్ ఫోటో థెరపీ, ఆటోక్లేవ్,సక్షన్ అపారేటస్‌బబ్ల్ సి పాప్ ,వెంటిలేటర్‌ఇన్ఫ్యుశాన్ పంప్ ,సిరంజ్ పంప్ పోర్టబుల్ ఎక్స్ రే వంటి పరికరాలను అందించారని కలెక్టర్ తెలిపారు.నవజాత శిశు కేంద్రం ఏర్పాటుకు అవసరమైన 35 లక్షల విలువ చేసే వివిధ వైద్య పరికరాలు మాత శిశు ఆసుపత్రికి చేరుకున్నాయని, వీటిని త్వరగా అమర్చి నవ జాత శిశు కేంద్రం ప్రారంభానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలో శానిటేషన్ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని చెప్పారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి,పిల్లల వైద్య నిపుణులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి వర్గాలు ముందుకు రావాలి: ఎమ్మెల్యే కృష్ణారావు ఎమ్మెల్సీ నవీన్ కుమార్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి వర్గాలు ముందుకు రావాలనీ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఎమ్మెల్సీ కురుమయ్య గారి నవీన్ కుమార్ లు తెలియజేశారు. కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలాజీ నగర్‌లో నూతనంగా ఐజేక్స్ ఆయుర్వేదిక్ ఆసుపత్రిని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ రావులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆస్పత్రి లోని పలు విభాగాలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ నాయకులు వడ్డేపల్లి రాజు ప్రారంభించారు. ఆసుపత్రి నిర్వాహకులు మాట్లాడుత ఆయుర్వేద వైద్యం ప్రపంచంలోనే అత్యంత పురాతనమైనదని, అయితే ప్రస్తుతం అది కొంత వెనకబడినట్లు కనిపిస్తోందని తెలిపారు. ఆయుర్వేదం ద్వారా ప్రతి వ్యాధికీ సమర్థమైన చికిత్స అందించవచ్చని వివరించారు. ఆస్పత్రిలో పంచకర్మ ట్రీట్మెంట్, గ్యాస్ట్రైటిస్, సోరియాసిస్ వంటి సమస్యల కోసం ప్రత్యేక చికిత్సలు అందుబాటులో ఉంచామని చెప్పారు. గత 15 ఏళ్లుగా ఆయుర్వేద రంగంలో అనుభవాన్ని సంపాదించామని, ఇప్పుడు అత్యాధునిక సౌకర్యాలతో ఈ ఆసుపత్రిని ప్రారంభించామని తెలిపారు.

# కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సుబ్బారెడ్డికి సత్కారం



**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ఉగాది పర్వదినాన వివిధ సేవలందించే పలువురికి అందించే ఉగాది "విశిష్ట పురస్కారం" అందుకున్న నల్లమిల్లి సుబ్బారెడ్డిని కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.గురువారం అనపర్తి టిజిఆర్ కళ్యాణ మండపంలో ఉగాది రోజున ముఖ్యమంత్రి చేతుల మీదుగా "ఆంధ్ర రాష్ట్ర ఉగాది పురస్కారం"అందుకున్న సందర్భంగా అనపర్తి మండలం రామవరం కు చెందిన అనపర్తి శ్రీ రామకృష్ణ సేవా సమితి ప్రధాన కార్యదర్శి నల్లమిల్లి సుబ్బారెడ్డిని కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఇటువంటి సత్కారం అందుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి త్రినాధ్ రెడ్డి, కోస్తాంధ్ర రెడ్డి యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు పడాల సుబ్బారెడ్డి, చింతా గోపాలకృష్ణారెడ్డి(గోపి), తాడి రామచంద్రారెడ్డి, కె ఎస్ ఎన్ రెడ్డి, చింతా వీర్రాఘవ రెడ్డి (సిరి), నల్లమిల్లి గోపాలకృష్ణారెడ్డి, తాడి సతీష్ రెడ్డి, శ్రీ రామకృష్ణ సేవా సమితి సభ్యులు ఎం దుర్గాప్రసాద్, సత్య వెంకటరెడ్డి (బులితమ్ము),సత్తిపోతా రెడ్డి, చింతా నాగూరెడ్డి, డాక్టర్ నల్లమిల్లి ఆదిరెడ్డి, నల్లమిల్లి విను రెడ్డి తదితరులు ఉన్నారు.

# లక్ష్మీ గణపతి ఆలయ ప్రధమ వార్షికోత్సవంలో మాజీ ఎమ్మెల్యే



**తెలుగు – వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** బిక్కవోలు మండలం బలభద్రపురం శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ ప్రధమ వార్షికోత్సవం పురస్కరించుకుని గురువారం ముఖ్య అతిథి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వహించిన అన్నదాన వితరణ కార్యక్రమంలో డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నల్లమిల్లి వెంకటరెడ్డి,కొవ్వూరి సత్తిబాబు, కొవ్వూరి సుజాత వెంకటరామారెడ్డి, గొలుగూరి దుర్గారెడ్డి, గొలుగూరి మణికంఠ రెడ్డి, కోనాల అనిల్ కుమార్ రెడ్డి, ఇంకా పలువురు వైసీపీ నేతలు,కార్యకర్తలు ఉన్నారు.

# ఏర్గట్ల మండల కేంద్రంలో జై బాపు.. జై భీం.. జై సంవిధాన్ కార్యక్రమం



**తెలుగు వెలుగు..(ఏర్గట్ల:** మండల) కేంద్రంలో జై బాపు.. జై భీం.. జై సంవిధాన్ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ గారు మరియు కార్యక్రమ పర్యవేక్షకులు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ గారు గారు పాల్గొన్నారు.గత పది సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని బలహీనపరచాలని చూస్తుందని ప్రజాస్వామ్యంపై దాడి చేస్తుందని రాజ్యాంగ పరిరక్షణ కొరకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం పిలుపుతో ఢిల్లీ నుంచి గల్లీ వరకు ప్రజలను చైతన్యం చేయడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారుఏర్గట్ల మండల కేంద్రంలో జై బాపు.. జై భీం.. జై సంవిధాన్ కార్యక్రమం.







# దొడ్డీ కొమురయ్య జయంతి కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఏప్రిల్ 03:** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా, ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తు ఆయన నడిచిన అడుగు జాడల్లో నడవాలని యువతకు పిలుపు ఇచ్చారు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి. అనంతరం వారికీ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు నర్సిములు మల్గొండ పర్శురామ్. అనిల్ రాజు రవీందర్ బీమ్మన్న. నావనాథ్.నర్సింహా తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డా వీరేంద్ర కుమార్ తో భేటి అయిన ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి






**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ ఏప్రిల్ 03:** రాష్ట్రంలో కులగణన చేసి అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్లు బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపడం జరిగిందని మహేష్ కుమార్ గౌడ్ కేంద్ర మంత్రికి వివరించారు. కేంద్రం ఆమోదించి రిజర్వేషన్లు అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, ఎంపీ మల్లు రవి, నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సహచర ఎమ్మెల్యే లు నాయకులు పాల్గొన్నారు.

# "మే"లో మూలారెడ్డి కళా పరిషత్ జాతీయ స్థాయి నాటిక పోటీలు

**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి మండలం రామవరం నల్లమిల్లి మూలారెడ్డి కళాపరిషత్ 29 వ జాతీయస్థాయి నాటికల పోటీలు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నిర్వహణలో వచ్చే నెల 21,22,23,24 తేదీల్లో జరగనున్నాయి.పోటీలకు ఎంపికైన నాటికలను కళా పరిషత్ ప్రకటించింది. మే 21న శ్రీ సాయి ఆర్ట్స్ "జనరల్ బోగీలు" (కొలకలూరు), కుట్రపాడు ఉషోదయ కళానికేతన్ వారి "కిడ్నాప్" 22 వ తేదీన చైతన్య కళాభారతి "చీకటి పువ్వు"(కరీంనగర్), చైతన్య కళా స్రవంతి (అ) సత్యం(విశాఖపట్నం), అమృత లహరి ఆర్ట్ థియేటర్స్ నాన్న నేనోచ్చేస్తా(గుంటూరు) వారి నాటిక ప్రదర్శింపబడనున్నట్టు ప్రకటించారు.23 న తాడేపల్లి కి చెందిన అరవింద ఆర్ట్స్ "విడాకులు కావాలి"బొరివంకకు చెందిన శర్వాణి వారి"కొత్త పరిమళం"విశాఖపట్నంకు చెందిన తెలుగు కళా సమితి వారి "నిశ్శబ్దమా నీ ఖరీదెంత"నాటికలు,24 వ తేదీన గుంటూరు అమరావతి ఆర్ట్స్ వారి "చిగురు మేఘం "నాటిక ప్రదర్శింపబడనున్నట్టు పరిషత్ ప్రకటించింది.



# మనసున్న మారాజు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పు
- రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట

**హనుమకొండ, ఏప్రిల్ 3 :** దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రజా పంపిణీలో గొప్ప పథకానికి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టి మనసున్న మా రాజుగా నిలిచారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం ధర్మసాగర్ మండలం నారాయగిరి, ముప్పారం, ధర్మసాగర్ గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఆనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో పేదల ఆకలిని గుర్తించి ప్రతీ ఒక్కరి కడుపు నింపాలనే ఆలోచనతో మన ప్రజా ప్రభుత్వం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరతదేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని చారిత్రాత్మక పథకాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. ఆనాడు 2రూపాయలకు కిలో బియ్యం ప్రవేశ పెట్టిన ఎన్టీ రామారావు ఎలా గుర్తుండిపోయారో ఇప్పుడు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 1కోటి రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10లక్షల మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం అందించడానికి రూ.



13వేల 500 కోట్లు ఖర్చు అవుతుందని వివరించారు. ఇంత పెద్ద మొత్తం లో ఖర్చు చేసి, రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టాలనే ఉద్దేశ్యంతో అందిస్తున్న సన్న బియ్యం ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాయలు కాసే చెట్టుకే రాళ్ల దెబ్బలు ఉంటాయని తెలిపారు. 15ఏళ్ళు ఎమ్మెల్యే గా ఉన్న వ్యక్తి నియోజకవర్గంలో ఎం పనులు చేశాడో మీ అందరికీ తెలుసని అన్నారు.ఎన్ని ఏళ్ళు ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు కాబట్టి నేను ఒక్కొకట్టిగా సమస్యలు పరిష్కరిస్తున్నానని తెలిపారు. ఆయన లాగా నేను పదవులు అమ్ముకోలేదు, పథకాలు అమ్ముకోలేదని నేను ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నుండి ప్రతీ గ్రామాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం కోసమే అహర్నిశలు కృషి చేస్తున్నానని వెల్లడించారు. నీతి నిజాయితీతో పని చేస్తున్నాని అన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ ప్రజలందరూ గ్రామ అభివృద్ధికి కలిసి రావాలని కోరారు. వచ్చే ఏడాది లోపు నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి సాగు





నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ వరప్రదాయిని దేవాదుల ఎత్తిపోతల పథకం అని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి నియోజకవర్గప్రజల ఋణం తీర్చుకుంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే.. సన్న బియ్యం పథకం దేశవ్యాప్తంగా ప్రారంభించాలి

- ఆ భూములు ప్రభుత్వానివే అని హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది
- రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 6వేల కోట్లతో యువతకు స్వయం ఉపాధికి ఆర్థిక చేయూత
- హెచ్‌సీయు పక్కన ఉన్న భూములపై ప్రతిపక్షాలు కావాలనే రాజకీయం
- స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**హనుమకొండ, ఏప్రిల్ 3:** బిజెపికి ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే.. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం దేశవ్యాప్తంగా అందించి, చిత్తశుద్ధి నిరూపించుకోవాలని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎంపీడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 90లక్షల రేషన్ కార్డులు ఉండగా 2కోట్ల 81లక్షల 50వేల మంది లబ్ధిదారులు ఉన్నారని, ఇప్పుడు కొత్తగా వచ్చిన దరఖాస్తుల ద్వారా మరో 10లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు కానున్నాయని మొతంగా 1కోటి రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10లక్షల మందికి లబ్ధి చేకూరానుందని తెలిపారు. ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున మొత్తం బియ్యం పంపిణీకి 13వేల 500కోట్లు ఖర్చు అవుతుందని



అందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ. 8వేల కోట్లు అయితే కేంద్ర ప్రభుత్వ వాటా రూ. 5వేల 500కోట్లు అని తెలిపారు. కానీ బండి సంజయ్ అనే కేంద్ర మంత్రి కిలో రూ. 40 రూపాయలు అయితే రూ. 30 రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తే 10రూపాయలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. కనీస అవగాహన లేకుండా బండి సంజయ్ మాట్లాడటం సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా బీజేపీ ప్రభుత్వానికి పేద ప్రజల పట్ల ప్రేమ ఉంటే దేశ వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ చేసి వారి చిత్త శుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. మంచి పని చేస్తే చేయూత ఇవ్వాలని అంతేకాని విమర్శలు చేయకూడదని హితవు పలికారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు హెచ్ సీ యు భూములు ప్రభుత్వానివే అని చెప్పిన కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇప్పుడు ప్రభుత్వానికి కావు అనడంలో రాజకీయం తప్ప మరొకటి లేదని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన గత ప్రభుత్వం ఇప్పుడు ఎక్కడికి వెళ్ళినా అప్పు పుట్టే పరిస్థితి లేదని తెలిపారు. ఆ భూములను అమ్మడం ద్వారా వచ్చే డబ్బు తో పేద ప్రజల సంక్షేమానికి ఉపయోగించాలని ప్రత్నిస్తుంటే ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేస్తూ ప్రభుత్వాన్ని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. గత 10ఏళ్ల కాలంలో లక్ష కోట్లు ఖర్చు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయిందని, కాళేశ్వరం నుండి నీటిని తీసుకోకుండానే అత్యధిక సంఖ్యలో వరి ధాన్యం పడించిన్నట్లు వెల్లడించారు. రూ. 5వేల కోట్ల పూర్తి చేసే దేవాదులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాదుల ప్రాజెక్టుకు ప్రాధాన్యత లిస్టులో తీసుకొని పనులు త్వరితగతిన పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న దేవాదులను పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అదించడమే ఎజెండా పని చేస్తున్నాని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

- వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రహదారుల అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి
- భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయలని కేంద్ర మంత్రినికోరిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య
- ఎంపీ డా.కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి

**హనుమకొండ, ఏప్రిల్ 3 :** కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని గురువారం ఢిల్లీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కలిశారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధితో పాటు వివిధ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులపై కేంద్రమంత్రికి ఎంపీ డా.కడియం కావ్య వినతిపత్రం సమర్పించారు. NH-163 జనగామ జిల్లా, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని నిడిగొండ, రఘునాథ్ పల్లి, చాగల్, చిన్నపెండ్యాల, కరుణాపురం గ్రామాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు లేకపోవడంతో గ్రామస్తులు వివిధ అవసరాల నిమిత్తం రోడ్డు దాటుతుండటం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని కావున ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పాదచారులకు ఉపయోగపడేలా ఆయా గ్రామల పరిధిలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను మంజూరు చేయాలని కోరారు. కొన్ని గ్రామాల్లో సర్వీస్ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అందుకు సంబంధించి భూసేకరణ కూడా పూర్తయిందని వెల్లడించారు వెంటనే సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా జనగామ ఆర్ఓబి నుండి కరుణపురం వరకు అన్ని గ్రామాల్లో సైడ్ డ్రైనేజీలు నిర్మాణం చేశారని కానీ ఆ డ్రైనేజీలోని నీరు బయటకు వెళ్లకుండా గ్రామాల్లోకి వస్తుందని, కావున డ్రైనేజీ నీరు బయటకు వెళ్లేలా నిర్మాణం చేపట్టాలని కోరారు. వరంగల్ - జనగాం ఎంట్రీ పాయింట్ వద్ద నాలుగు రోడ్లను కలిపే జంక్షన్ పాయింట్ ఉందని, అక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి ట్రాఫిక్ భద్రతా చర్యలను పరిగణనలోకి తీసుకుని జంక్షన్ పాయింట్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. NH-163ని దాటే జనగామ సూర్యాపేట నేషనల్ హైవే ఆర్ఓబి వద్ద ఉన్న అప్రోచ్ రోడ్లు చాలా ఇరుకుగా ఉండడంతో వాహనాల రాకపోకలకు అనుకూలంగా లేకపోవడంతో ఆయా పాయింట్ల వద్ద అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. అప్రోచ్ రోడ్ల విస్తరణ పనులు చేపట్టినందుకు సంబంధించిన నిధులను మంజూరు చేయాలని ఈ సందర్భంగా అభ్యర్థించారు. భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యగారు కోరారు. గనులు, అడవులతో సహజ వనరులు సమృద్ధిగా ఉన్న జయశంకర్ భూపాలపల్లిలో పారిశ్రామిక కార్యకలాపాలు నిత్యం జరుగుతున్నందున ట్రాఫిక్ పెరిగిపోయి ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని వివరించారు. ఈ సమస్య పరిష్కార దిశగా భూపాలపల్లి పట్టణం చుట్టూ బైపాస్ రహదారిని 2024-25 వార్షిక ప్రణాళికలో చేర్చాలని మరియు దాని నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించాలని అభ్యర్థించారు. దీంతో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు, భూపాలపల్లిలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి మరియు భూపాలపల్లి ప్రాంతం యొక్క పూర్తి ఆర్థికాభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ చాలా ముఖ్యమైనదని వివరించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అభ్యర్థనల పట్ల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారని అన్నారు. వెంటనే డి పి ఆర్ తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారని తెలియజేశారు.





## సోనియాగాంధీని కలిసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**హనుమకొండ, ఏప్రిల్ 3 :** సీపీపీ చైర్ పర్సన్ సోనియాగాంధీని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఢిల్లీలో మర్యాద పూర్వకంగా కలిశారు. పార్లమెంట్ సమావేశాల ముగింపు సందర్భంగా సోనియా గాంధీ ని ఎంపీ డా. కడియం కావ్య కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ నగర ప్రగతి పై చర్చించారు.

## సన్న బియ్యం పంపిణి ప్రారంభం

### - తాసిల్దార్ కిరణ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు





**ఖానాపూర్, ఏప్రిల్ 03 :** ఖానాపురం మండలలోరంగాపురం గ్రామం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమం. ఖానాపూర్ ఎంఆర్ఓ కిరణ్ కుమార్,నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు , నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి రంగాపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిండి కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎఆరఓ ఆఫీస్ సిబ్బంది,రంగాపురం కార్యదర్శి ఎసకె అభేద బేగం,ఖానాపూర్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కె ముస్తఫా గ్రామ కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం కమనీయం

**రామడుగు, ఏప్రిల్ 03:** రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామంలో గురువారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం ఉత్సవం వేద పండితులు డింగరి సత్యనారాయణ చార్యులు కిరణాచార్యుల మంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా కొనసాగింది.. స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు మోర బద్రేశం సమర్పించారు. వెంకటేశ్వర ఆలయం నుండి స్వామి వారిని ఎదుర్కొని ఎదుర్కోలు నిర్వహించారు. దాసరి బాబు అనురాధ దంపతులు స్వామివారికి పుస్తె మట్టలను బహూకరించారు.. శ్రీ లక్ష్మి నరసింహ స్వామి కళ్యాణం కన్నుల పండుగగా కొనసాగింది.. కళ్యాణ ఉత్సవం అనంతరం భక్తులు మహిళలు కొబ్బరికాయలు కొట్టి పూజలు ఘనంగా నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కళ్యాణోత్సవానికి మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల వైస్ చైర్మన్ పిండి సత్యం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి హరీష్ మాజీ మండల అధ్యక్షుడు తిరుపతి మాజీ సర్పంచ్ కర్రసత్య ప్రసన్నారెడ్డి ఎంపీటీసీ నరేందర్ రెడ్డి రామడుగు సింగిల్విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూడూరి మణెమ్మ మల్లేశం దాసరి రాజేందర్ రెడ్డి పైండ్ల శ్రీనివాస్ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ సభ్యులు మాల స్వాములు గ్రామస్తులు మహిళలు యువకులు పాల్గొన్నారు..





## కాచానపల్లిలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో పర్శిక రాజు

**బయ్యారం, ఏప్రిల్ 3:** మండలంలో కాచన పల్లి గ్రామపంచాయతీ లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్య క్రమాన్ని పరిశిక రాజు తో కాంగ్రెస్ నాయకులు ప్రారంభిం చారు. రాష్ట్రంలో పేదవాడికి సన్న బియ్యం ఇవ్వటంతో ఆర్థికం గా ఊరట నచ్చిందని తెలిపారు. ప్రతి నిరుపేద పేద కుటుం బాల కడుపు నిండా భోజనం చేయడమే లక్ష్యంగా దేశంలోనే మొట్టమొదటిసారి ఇందిరమ్మ పాలనలో ఉచితంగా సన్న బియ్యం పథకం ప్రజా సర్కార్ ప్రారంభించిందని అన్నారు.పస్తం రవి, ధారవత్ శీను,పాయం రమేష్, డిలర్ ఇర్ప పద్మశ్రీ, గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్, బుజ్ కిపర్లు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్...

**- రాజ్యాంగ పరిరక్షణ యాత్ర.**

**- భారతరాజ్యాంగం పట్ల ఢిల్లీ పార్లమెంటులో అనుచిత వాఖ్యలను ఖండిస్తూ..**







**కరీంనగర్ రూరల్, ఏప్రిల్3:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నేడు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం, మండలంలోని, నగునూర్ గ్రామంలో సుడా చైర్మన్ కొమటి రెడ్డి నరేంధర్ రెడ్డితో కలిసి, పాదయాత్ర చేస్తూ ప్రజలను కలుస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ, గాంధీజి, అంబేద్కర్ ఆశయాలు రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమౌతుందని తెలుపుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఈ 16 నెలల్లో చేసిన, ఇచ్చిన సంక్షేమ పథకాల గురించి తెలియజేసిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్.ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, కరీంనగర్ రూరల్ మండల అధ్యక్షులు కాం రెడ్డి రాం రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు శేఖర్, వివిధ గ్రామాల అధ్యక్షులు, కరీంనగర్ డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ సభ్యులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ రావు పేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు

**రామడుగు, 3 ఏప్రిల్ :** రామడుగు మండలం గోపాలరావు పేట గ్రామంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు జిల్లా నాయకులు మండల నాయకులుశుభాకాంక్షలు తెలిపారు.



## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికి వస్తే ఖబర్దార్!



**హనుమకొండ, ఏప్రిల్ 3 :** నేచర్ తో ముడిపడి ఉన్న సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికి ప్రభుత్వం వస్తే.. ప్రజల గొంతుకలమై.. ప్రభుత్వ చర్యలను అడ్డుకుంటామని ఐక్య విద్యార్థి సంఘం నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూములను లక్కోవడం ఆపాలని శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థుల మీద సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్షపూరితంగా కేసులు పెట్టి లాఠీ చార్జ్ చేయించడం చాలా బాధాకరం అని విమర్శించారు. విద్యార్థి నిరుద్యోగ యువతకు న్యాయం చేస్తాము.. అని హామీ ఇచ్చి తెలంగాణా రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పూర్తిగా విద్యార్థిలోకానికి అన్యాయం చేయడం సిగ్గుచేటు అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములను లక్కోవడం అపి రాష్ట్రములో ఉన్న విద్యార్థులకు విద్యార్థి సంఘాల నాయకులకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములలో బుల్డోర్దార్ లు పెట్టి చెట్లని నరికివీయడంతో నే అక్కడ నివాషిస్తున్న ముగా జీవాలు జంతువులు పక్షుల అరణ్య రోదన మీకు వినపడలేదా..? అని విద్యార్థి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రములో విద్యార్థులజోలికి వస్తే గత కెసిఆర్ ప్రభుత్వానికి పట్టిన గతే రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్తారన్నారు. రాత్రి అరెస్ట్ అయినా వారిలో కెయూ విద్యార్థి నాయకులు మంద నరేష్ హకిమ్ నవీద్ ఒడెపెల్లి మధు, మున్న గణేష్ , రోహిత్ , రాచకొండ రంజిత్, క్కోమలపల్లి శివ , చెట్టుపల్లి శివ కుమార్ , అడ్డూరి గణేష్, ఆరెపల్లి తిలక్, ఊడ్తా గణేష్, రేణికుంట్ల ఆదిత్య తదితరులు ఉన్నారు.

## రేకుర్తి,విద్యానగర్‌లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర..

**● అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్ర ప్రారంభించిన సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి**





**కరీంనగర్ రూరల్,ఏప్రిల్3:** జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి మెయిన్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభమై 17,18,19,20,39 డివిజన్ల మీదుగా కొనసాగించి విద్యానగర్ వాటర్ ట్యాంక్ వద్ద ముగిసింది.ఈ సందర్భంగా పాదయాత్రను ఉద్దేశించి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గాంధీ మహాత్ముడిప్రాధాన్యత తగ్గించే విధంగా బిజెపి ప్రవర్తిస్తుందని అదే విధంగా పార్లమెంట్ లో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరచే విధంగా వ్యాఖ్యలు చేయడం బాధాకరమని రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు పన్నుతున్న వారికి వ్యతిరేకంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగం యొక్క ప్రాధాన్యతను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజల్లోకి పాదయాత్ర ద్వారా వెళ్తున్నామని అన్నారు.ఈ పాదయాత్రలో కరీంనగర్ నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,%ర్% సెల్ శ్రవణ్ నాయక్, %ంఎ% సెల్ కొరివి అరుణ్ కుమార్,బాలబాద్రి శంకర్, జక్కుల మల్లేశం, బోనాల శ్రీనివాస్, ఎండీ చాంద్,బబ్లు వర్మ, నర్స గౌడ్, వరాల నర్సయ్య,అస్తపురం రమేష్, గన్ను మహేందర్ రెడ్డి,అస్తపురం తిరుమల, వెన్నం రజిత రెడ్డి, జూపాక సుదర్శన్,కాంపెల్లి కీర్తి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి సక్సెస్ చేయాలి..

**కరీంనగర్ రూరల్,ఏప్రిల్3:** ఈనెల 6 పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లాలో వేడుకలను ఘనంగా నిర్వహించి, పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన గురువారం రోజున కరీంనగర్ రేకుర్తిలోని సాయి మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర ,జిల్లా, మండల ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆరవ తేదీ ఆదివారం రోజున పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లాలోని అన్ని పోలింగ్ బూత్ లతోపాటు, ప్రతి కార్యకర్త ఇంటిపై బిజెపి జెండా ఆవిష్కరణ చేపట్టాలన్నారు. ఆరో తేదీ నుండి 12వ తేదీ వరకు పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా మండలాల వారిగా క్రియాశీలక కార్యకర్తల సమ్మేళనాలు, గావ్ చలో, బస్తీ చలో అభియాన్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. స్వచ్ఛత అభియాన్ కార్యక్రమము ద్వారా కేంద్ర పథకాల లబ్ధిదారులతో సమావేశం, బస్తీలు గ్రామాల్లో పబ్లిక్ సమావేశాలు, అంబేద్కర్ విగ్రహం వద్ద స్వచ్ఛత కార్యక్రమాలు, జిల్లా స్థాయిలో చర్చ వేదికల ప్రోగ్రాములు చేపట్టాలన్నారు. అలాగే అటల్ జి శత జయంతి ఉత్సవాల సందర్భంగా కవి సమ్మేళనాలు, విద్యావంతులు మేధావుల తో సమావేశాలు నిర్వహించాలన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ జన జాగరణ కార్యక్రమాలు విస్తృతంగా జరగాలన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నింట అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. 16 నెలల్లో కాంగ్రెస్ సర్కార్ పై తీవ్ర ప్రజా వ్యతిరేకత వచ్చిందన్నారు. రేషన్ బియ్యం పంపిణీ విషయంలో కేంద్రం సొమ్ముతో రాష్ట్రం సోకులు పడుతుందని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై బిజెపి నిరంతర పోరాటాలు కొనసాగిస్తుందన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బోడిగశోభ, తాజా మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, సీనియర్ నాయకులు, ప్రోగ్రాం కన్వీనర్ కన్నబోయిన ఓదెలు, కో కన్వీనర్ వైద రామానుజం మాట్లాడారు.



## సన్న బియ్యంతో నిరుపేదల ఇంట్లో ఆనందం

**● జగ్గుతండలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం**



**బయ్యారం,ఏప్రిల్ 3:** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడంతో నిరుపేద కుటుంబాలకు ఆసరా ఇచ్చినట్లు అయిందని మధ్యతరగతి కుటుంబాలకు మేలు చేసే ఈ పథకం రాష్ట్రంలో ప్రతి ఒక్క లబ్ధిదారులకు స్వాలంబన కలుగుతుందని సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి అన్నారు. గురువారం బయ్యారం మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న నిరుపేదలకు సన్న బియ్యం పథకాన్ని ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సన్న బియ్యం శ్రీమంతులే కాదు పేదలు కూడా సన్న బియ్యం తినాలన్నది ప్రజా ప్రభుత్వ ఆకాంక్ష అని ఆహార భద్రత చట్టం తీసుకువచ్చి, రేషన్ షాపులు ప్రారంభించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, దేశంలోనే పేదలకు సన్న బియ్యం ఇస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానిదే.పండుగనాడే కాదు..పేదలు ప్రతిరోజూ సన్న బియ్యం తినాలన్న సంకల్పంతో సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి తమ్మిశెట్టి వెంకటపతి,మండ నాగరాజు,గుంజ వీరస్వామి,కొండపల్లి లక్ష్మి,ఎల్లవుల మల్లయ్య,పగడాల శ్రీను, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పెనాల్టీ సర్క్యులర్‌ను సవరించిన చైర్మన్‌కి ధన్యవాదాలు

**● సింగరేణిలో ఇప్పటికైనా నో వర్క్ నో పే నిబంధనను అమలు చేయాలి ● ప్రతినెల ఏడవ తారీఖు వేతనాలు చెల్లించాలని డైరెక్టర్ గారు ఇచ్చిన సర్క్యులను అమలు చేయాలి ● చైర్మన్ గారు ఇప్పటికైనా వేతనాల పెంపుకై చర్యలు తీసుకోవాలి ● PSCWU TUCI రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ యాకూబ్ షావలి, తోకల రమేష్**





**రామగుండం,ఏప్రిల్3 :** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుడు ఏదైనా కారణాలతో గైర్హాజరు అయితే రోజుకు 300 రూపాయలు పెనాల్టీ విధిస్తూ గతంలో ఇచ్చిన సర్క్యులర్ను సవరించిన సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంకి, సింగరేణి డైరెక్టర్లకు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ధన్యవాదాలు తెలియజేస్తున్నది. అన్ని సంఘాలు ఇచ్చిన విజ్ఞప్తి మేరకు స్పందించి కాంట్రాక్ట్ కార్మికుల బాధను, గాదను అర్థం చేసుకొని సర్క్యులర్ ను సవరించినందుకు ధన్యవాదాలు తెలుపుతూనే సింగరేణిలో నో వర్క్ నో పే నిబంధనను వందకు వందశాతం అమలు చేయాలని సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నాం. అదేవిధంగా ప్రతి నెల ఏడవ తారీకు వేతనాలు ఇవ్వాలని గౌరవ డైరెక్టర్ ఇచ్చిన సర్క్యులర్ ను కిందిస్థాయి అధికారులు ఎక్కడా కూడా అమలు చేయడం లేదు. ప్రతినెల ఏడవ తారీఖు వేతనాలు చెల్లించాలని సమీక్ష నిర్వహించాలని ఎంత మేరకు ఆ సర్క్యులర్ అమలు జరిగిందో సమీక్ష జరపాలని కోరుతున్నాం. రెండు నెలలు గడిచిన వేతనాలు రాని అనేక సెక్షన్లు సింగరేణిలో ఉంటున్నాయి. అనేకసార్లు సివిల్ డిపార్ట్మెంట్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ పట్టించుకోవడం లేదు డైరెక్టర్ ఇచ్చిన సర్క్యులర్ నే కాలరాసే విధంగా కిందిస్థాయి అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రతి నెల ఏడవ తారీఖు లోపు వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని చైర్మన్ ని కోరుతున్నాం. అదేవిధంగా ఎంతోకాలంగా సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు చైర్మన్ పై నమ్మకంతో వేతనాలు పెరుగుతాయన్న ఆశతో కాంట్రాక్ట్ కార్మికులంతా ఎదురుచూస్తున్న వేతనాల పెంపుపై చైర్మన్ బలరాం చర్యలు తీసుకోవాలని మేడే కానుకగా ప్రకటించాలని కోరుతున్నాం.

## కాజీపేట లోకో రన్నింగ్ డిపో సిబ్బంది కొరతపై పార్లమెంట్‌లో గళమెత్తిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

**● కాజీపేట, సికింద్రాబాద్ డివిజన్ పట్ల రైల్వే అధికారులు పక్షపాత ధోరణి**

**● కాజీపేట లోకో రన్నింగ్ డిపో సిబ్బందిని అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలింపు**

**● వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**



**హనుమకొండ, ఏప్రిల్ 3 :** దక్షిణ మధ్య రైల్వేలో అతిపెద్ద డిపోగా ఉన్న కాజీపేట లోకో రన్నింగ్ డిపో సిబ్బందిని వివిధ కారణాలతో అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం పార్లమెంట్ సమావేశాల్లో కాజీపేట లోకో రన్నింగ్ డిపో సిబ్బంది కొరత పై ఎంపీ గళమెత్తారు.గత 15 ఏళ్లలో 500 మందికి పైగా ఉద్యోగులను స్థానికత వివిధ కారణాలతో రైల్వే అధికారులు విజయవాడలోని ఒక చిన్న లోకో రన్నింగ్ డిపోకు పెద్ద సంఖ్యలో ఉద్యోగులను బదిలీ చేసారు. ప్రస్తుతం కాజీపేటలో మంజూరైన 709 మంది ఉద్యోగుల సంఖ్యకు కేవలం 526 మంది ఉద్యోగులు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ప్రస్తుతం మళ్లీ కాజీపేట లోకో రన్నింగ్ స్టేషన్‌కు రైల్వే 184 కొత్త పోస్టింగ్‌లు మంజూరు చేసినప్పటికి, పోస్టుల భర్తీకి అధికారులు ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని, దీని వల్ల ఉన్న ఉద్యోగులపై అధిక భారం పడుతుందని తెలియజేశారు. ఇప్పటికే 1100 మంది ఉద్యోగులు పనిచేస్తున్న విజయవాడ లోకో రన్నింగ్ డిపోకు వీరందరినీ అక్కడకు తరలించడం ఆశ్చర్యకరం అన్నారు. ముఖ్యంగా కాజీపేట, సికింద్రాబాద్ డివిజన్ పట్ల రైల్వే అధికారులు పక్షపాత ధోరణిని ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. రైల్వే శాఖ మంత్రి దయచేసి సమస్యను సానుకూలంగా పరిశీలించి, కాజీపేటలోని లోకో రన్నింగ్ స్టేషన్‌లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# బీసీ బిల్లు పేరుతో వెనుకబడిన తరగతి ప్రజలను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

- బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్...



**కరీంనగర్,ఏప్రిల్3:** తెలంగాణ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ పెంచుతున్నామంటూ ప్రగల్భాలు పలికి , చట్టసభలో 42 శాతం బీసీలకు విద్యా,ఉద్యోగ,ఉపాధి అవకాశాలలో రిజర్వేషన్లు కల్పిస్తామని బిల్లు ప్రవేశ పెట్టడం జరిగిందని, అయితే ఈ బిల్లు ప్రవేశపెట్టిన విధానమే ఒక మోసపూరిత చర్య అని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎన్నం ప్రకాష్, బీజేపీ నాయకులు పెంట శ్రీనివాస్ తెలిపారు. గురువారం రోజున కరీంనగర్లో వారు మాట్లాడుతూ బీసీలను అనాదికాలం నుండి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తూనే వస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ అని చెప్పి ఇప్పటివరకు ఉన్న కులాలతో పాటు అదనంగా కొత్త కులాలను చేర్చి జనాభా దామాషా పద్ధతిలో కాకుండా అశాస్త్రీయంగా బీసీలలోని వివిధ గ్రూపులను విభజించి అందులో వివిధ కులాలను చేర్చడమే కాకుండా , బీసీలను మోసం చేసే చర్యకు పాల్పడుతుందని ఆరోపించారు. బీసీల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త వివాదానికి తెర లేపడం చూస్తుంటే బీసీల మధ్య చిచ్చు పెట్టి ఓట్ల పబ్బం గడుపుకోవాలనే కుట్రపూరిత చర్య కనబడుతుందని పేర్కొన్నారు.భారత రాజ్యాంగం ప్రకారం ఈ దేశంలో వెనుకబడిన తరగతులు అంటే ఈ దేశంలో ఉన్న వెనుకబడిన కులాలు మాత్రమేనని, . అయితే ఎక్కడ కూడా మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడదని భారత రాజ్యాంగం ద్వారా వివిధ న్యాయస్థానాలలో తీర్పులు ఇచ్చిన కూడా, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు పెంచుతున్నామని చెప్తూనే బీసీ కులాలలో బీసీ (ఇ )పేరుతో ఒక కొత్త గ్రూపును చేర్చి దాన్లో మత ప్రాతిపదికన ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడం చూస్తుంటే గతంలో ఉన్న బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన శాతాన్ని తగ్గించడమే నన్నారు. ప్రధానంగా ఇందులో ముస్లిం మతానికి రిజర్వేషన్ అందించి బీసీలను మోసం చేస్తూ బీసీల జాబితాలో బిసి ఈ అనే పేరుతో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ పెంచడం మోసపూరిత చర్యగా వారు అభివర్ణించారు.ముస్లింలకు కేటాయించిన 10 శాతం బీసీ రిజర్వేషన్ తీసేస్తే బీసీలకు మిగిలేది కేవలం 32 శాతం మాత్రమేనని, గతంలో 29%లో నాలుగు శాతం ముస్లిం రిజర్వేషన్ పేరుతో బీసీ రిజర్వేషన్ మింగి వేయడం చూసామని, అది సరిపోదన్నట్టుగా మళ్లీ ఇంకొక ఆరు శాతం కలిపి మొత్తం 10% బీసీఈ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్ ఇవ్వడం ఇది పూర్తిగా వెనుకబడిన కులాలను,తరగతులను మోసం చేస్తూ, వారికి తీవ్ర అన్యాయం చేయడమేనన్నారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు పక్కకు పెట్టి జనాభా దామాషా ప్రకారం బీసీలకు దక్కాల్సిన బీసీ రిజర్వేషన్లను పెంచాలని, వెంటనే రాష్ట్ర చట్టసభల్లోనే నిర్ణయం తీసుకోవాలని, బీసీ రిజర్వేషన్ల పెంపుతో కేంద్ర ప్రభుత్వానికి సంబంధం లేదని, అది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాల్సిన చర్య అని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ముస్లిం మత ప్రాతిపదికన కేటాయించిన బీసీఈ 10 శాతం రిజర్వేషన్ తొలగించి, కేవలం బీసీలకు మాత్రమే రిజర్వేషన్లు జనాభా దామాషా పద్ధతిలో పెంచాలని ఎన్నం ప్రకాష్,పెంట శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు.

# నిఘా నీడనే మాకు కొండంత అండ ...





- జోరుగా ఇసుక దందా...
- వాగులోని ఇసుక తోడేస్తున్న తోడేళ్లు ...
- అనుమతి లేకుండా ఇసుక రవాణా ..
- పట్టించుకోని జిల్లా యంత్రాంగం..?

**బయ్యారం/కొరవి, క్రైమ్.ఏప్రిల్ 3:** మండలంలో ఇసుక అక్రమార్కులు నిఘా నీడలోనే అందరు చూస్తుండగానే వాగులో, వంకలలో ఇసుకను రాత్రి సమయంలో తోడేస్తూ ఉన్నారు.ఇసుక అక్రమార్కులకు అధికారులు అండగా కొమ్ముకాయడంతో రాత్రి అయితే చాలు ఇసుక ఎక్కడుందో అక్కడ ఇసుక ట్రాక్టర్ లో అక్రమార్కులు అక్కడ వాలుతూ .. తోడేళ్ల ఇసుక తోడేస్తున్నారు. వివరాల్లోనికి వెళితే కొరివి, బయ్యారం మండలం సరిహద్దు గ్రామాలు అడ్డుగా ఉన్న పాకాల వాగులో గత కొన్ని రోజులుగా ఇసుక అక్రమార్కులు యదేచ్ఛగా ఇసుకను ట్రాక్టర్లకు నింపి డంపులుగా చేస్తూ, ఇండ్ల నిర్మాణ దారులకు, సిమెంట్ బ్రిక్ లకు రవాణా చేస్తూ సొమ్ము. చేసుకుంటున్నారు. కొరవి మండలం బంగారు గూడెం, చౌటి తండా , బయ్యారానికి చెందిన కొంత మంది బడా నేతలు, కొంత మంది పత్రికా విలేకరుల ముసుగులో ఇసుక రవాణాకు ఆజ్యం పోస్తూ యదేచ్ఛగా తమ కార్యకలాపాలను నిర్వహిస్తూ ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇదంతా అధికారులకు తెలిసి నడుస్తుందా..లేక తెలియక నడుపుతున్నారా.. అనే అనుమానాలు మండలంలో చర్చ అనే అంశంగా మారింది. పాకాల,పాలవాగులలో ఇసుక ను యదేచ్ఛగా తరలిస్తున్నారు. దీనిపై అధికారులు తమ పరిధి కాదంటే, కాదంటూ.. రెవిన్యూ మీద, పోలీసులు, పోలీసుల మీద రెవెన్యూ, ఒకరిపై ఒకరు తమ పరిధిని కాదంటూ నిద్ర మత్తులో ఉంటూ, నిఘా నీడ ఉండటంతో ఇసుక అక్రమార్కులకు మూడు పువ్వులు ఆరుకాయలుగా తమ ఇసుక అక్రమ వ్యాపారం జోరుగా కొనసాగిస్తున్నారు. దీనితో జిల్లా యంత్రాంగం పట్టించుకోక పోవడంతో ఇసుక అక్రమ రవాణా వారికి అడ్డు అదుపు లెకుండా పోయిందనే విమర్శలు ఉన్నాయి.ఇసుక అక్రమార్కులు గతంలో పార్టీ లో నాయకుల ముసుగులో దాడులు నిర్వహించారు. ఇసుక అక్రమార్కులు ఎంతటికైనా తెగిస్తారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారుల ఉదాసీనత అక్రమార్కులకు వరంగా మారింది.దీనిపై బయ్యారం తహసిల్దార్ బి.విజయ వివరణ కోరగా పాకాల వాగు తమ హద్దులోకి రాదని కొరివి మండలానికి చెందినది గా, అక్కడ అధికారులు చూసుకోవాలని తెలిపారు. దీనిపై ఎస్సై తిరుపతిని వివరణ కోరగా పాకాల వాగులో కొరివి బయ్యారం సరిహద్దు చెందినదిగా ఇది రెండు మండలాల రెవెన్యూ పరిధిలోకి వస్తుంది అది వారే చూసుకోవాలని తెలిపారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది





- దేశంలో సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం

**హనుమకొండ, ఏప్రిల్ 3:** రాష్ట్రంలో పెద్దవాళ్లు, పేదవాళ్లు అనే తేడా లేకుండా అందరూ ఒకే రకమైన అన్నం తినాలనే ఉద్దేశంతో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమం అని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. గురువారం వేలేరు మండలం గుండ్లసాగర్, సోడాషాపల్లి, వేలేరు గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మాకంగా ప్రవేశపెట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆనాడు 2 రూపాయలకు కిలో బియ్యం ఇచ్చి ఎన్టీ రామారావు ఎలా గుర్తుండిపోయారో.... ఈ రోజు సన్న బియ్యం పంపిణీ చెస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గారి పేరు కూడా అదే స్థాయిలో గుర్తిండిపోతుందని అన్నారు. ఇప్పటి వరకు ఇచ్చిన దొడ్డు బియ్యం అక్రమ మార్గల్లో రాష్ట్రం దాటి, దేశం దాటి పోతున్న నేపథ్యంలో ప్రభుత్వం అందించే బియ్యం పేదల కడుపు నింపాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి ఒక్కరికీ 6కిలోల చొప్పున ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని సాహసం తెలంగాణ ప్రభుత్వం చేసిందని అన్నారు. సన్న బియ్యం పంపిణీ లో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పంపిణీ జరగాలని ప్రభుత్వం అందించే సన్న బియ్యంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వచ్చే వర్షాకాలంలోపు మల్లన్న గండి లిఫ్ట్ పనులను పూర్తి చేసి వేలేరు, చిల్పూర్ మండలాలకు సాగునీరు అందించే బాధ్యతనాదని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధిని గత పాలకులు పట్టించుకోలేదని అన్నారు. తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన నాటి నుండి ప్రతీ రోజు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నాని వెల్లడించారు. ఎన్నికల సమయం లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు కాలువల వెంట తిరుగుతూ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ కాలువల నిర్మాణం, పూడికతీత, చెట్ల తొలగింపు వంటి పనులను వేగవంతం చేసి పంటలకు సాగు నీరు అందించే ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. మరో ఏడాది కాలంలో నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధే నా ఏకైక ఎజెండా అని, నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే వరకు విశ్రమించనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయితో పోలీసులకు చిక్కిన యువకుడు

**హనుమకొండ, ఏప్రిల్ 3 :** నిన్నటి రోజున హన్మకొండ పోలీస్ వారు ఉదయం హన్మకొండ బస్ స్టాండ్ సర్కిల్ వద్ద ఒక్క యువకుడు ఒక్క లగేజ్ బ్యాగు పట్టుకొని అనుమానంగా ఉండి పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నం చేయగా యస్.ఐ. కె. కిశోర్ తన సిబ్బందితో అతనిని పట్టుకొని బ్యాగును ఓపెన్ చేసి చూడగా 12 ప్యాకెట్స్ ఎండు గంజాయి ఉండగా స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తీసుక రాగా హన్మకొండ అడ్మిన్ యస్.ఐ కె. అశోక్ కుమార్ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినారు. ఈ వ్యక్తిని ఈరోజు ఉదయం రిమాండ్ పై కోర్టులో హాజరు పరుస్తారని చెప్పినారు. నెరస్థుల పేర్లు:గౌతమ్ భరత్ సింధే, తండ్రి: భరత్ సింధే, వయస్సు: 23 సంవత్సరాలు, కులం: OBC(సింధే), వృత్తి: లేబర్, R/O: ఫాదర్ జార్జ్, డోస్ బోస్కో విశ్వామిత్రి, స్నేహాలయ, మహిళా కళాశాల, వడోదరా, గుజరాత్ ప్రస్తుతం బైరాజీకివాడి, డిల్లీ గెట్ పార్కింగ్ సూరత్, గుజరాత్ స్టేట్, పై నెరస్థుల నుండి స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలు:1) 16 కిలోల ఎండు గంజాయి, 2) 1-2, విషయం: నెరస్తుని తల్లిదండ్రులు చనిపోయారు, నేరస్థుడు, ప్రయాణిస్తున్న రైళ్లలో సమోసాలూ అమ్ముతుండగా 6 నెలల క్రితం A2 ముంబై చెందిన అర్జున్ సమోసాలూ అమ్మితే ఎన్ని డబ్బులు అర్జున్ నేను చెప్పినట్లు చేస్తే నీకు 5000/- రూపాయలు ఇస్తాను అని చెప్పగా నేను ఆశపడి ఒకే అని చెప్పినాను. అందుకు అర్జున్ నేను నీకు ఒక్క గంజాయి ఉన్న బ్యాగ్ ఇస్తాను నేను చెప్పిన రైల్వే స్టేషన్కు తీసుక వెళ్ళి ఇవ్వాలి అని చెప్పగా నేను ఈ పని చేయడానికి అంగీకరించాను. మొదటగా నవంబర్ నెలలో అర్జున్ సూరత్ కు వచ్చి నన్ను ఒడిశాలోని బాలుగం రైల్వే స్టేషన్లో వెళ్ళితే అక్కడ నెహ్రూ బాయి ఒక్క గంజాయి ఉన్న ముంబైకి తీసుకొని వచ్చాడు అందుకు అర్జునికి యిచ్చినాను నాకు 5000/- రూపాయలు యిచ్చినాడు. ఆ తరువాత 4 రోజుల క్రితం అర్జున్ నాకు ఫోన్ చేసి ఒడిశాలోని బాలుగం రైల్వే స్టేషన్లో వెళ్ళితే అక్కడ నెహ్రూ బాయి గంజాయి బ్యాగు ఇస్తాడు తీసుకొని రమ్మనగా నేను నిన్నటి రోజున ఒడిశాలోని బాలుగంకు వెళ్ళినాను, ఈరోజు ఉదయం నెహ్రూ బాయి ఒక్క గంజాయి ఉన్న బ్యాగ్ ఇవ్వగా దీనిని కోణార్క్ ఎక్స్ ప్రెస్ లో తీసుకొని వస్తుండగా ట్రైన్ లలో పోలీస్ వారు గంజాయి గురుంచి తనికీలు చేస్తున్నారని నాకు తెలిసింది ఇంతలో వరంగల్ రైల్వే స్టేషన్ రాగా నేను ఇక్కడ ట్రైన్ దిగి అక్కడ ఉన్న ఆటో వారిని హైదరాబాద్ కు వెళ్ళుటకు హన్మకొండకు తీసుక రాగా ఇక్కడ పోలీస్ వారు పట్టుకున్నారు.

# అధికార అహంతో రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్న కేంద్రం

**- రాజ్యాంగాన్ని పరిరక్షించుకోకుంటే ఇబ్బందులు తప్పవు- కోహెడ మండలంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ పాదయాత్ర - హాజరైన సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**

**సిద్దిపేట,ఏప్రిల్3:** అధికార అహంతో రాజ్యాంగాన్ని కేంద్ర మోదీ ప్రభుత్వం అవహేళన చేస్తున్నదని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేట జిల్లాలో కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంద ధర్మయ్య సీనియర్ నాయకుల బసవరాజ్ శంకర్ తో కలిసి కోహెడ లో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కోహెడ మండల ఇంచార్జ్ పాదయాత్రలో సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు కేంద్ర ప్రభుత్వం మోడీ అవలంబిస్తున్న తీరును ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ఎఐసిసి తీసుకున్న నిర్ణయం మేరకు పై కార్యక్రమానికి కోహెడ మండల ఇన్చార్జిగా నియమించారని అన్నారు. ఎంతో శ్రమించి రాసిన రాజ్యాంగం పట్ల కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంది అని అన్నారు. అందరి సమ్మతితో ఆమోదింపజేసి అమలులోకి తీసుకువచ్చిన రాజ్యాంగం పట్ల అధికార అహంతోనే బిజెపి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని మారుస్తున్నదని అన్నారు. అదే జరిగితే బడుగు బలహీన వర్గాల ప్రజలకు మైనార్టీలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. ప్రజలు ఇప్పుడైనా మేల్కొని మన హక్కులను మనం కాపాడుకునేలా ప్రతి ఒక్కరు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమానికి తరలి రావాలి అని అన్నారు. లేదంటే రాబోయే రోజుల్లో ఇబ్బందులు తప్పవు అని అన్నారు. కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మల జయరాజ్ వైస్ చైర్మన్ భీంరెడ్డి తిరుపతిరెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివారెడ్డి యూత్ కాంగ్రెస్ శివ సాయి సీనియర్ నాయకులు రాగుల శ్రీనివాస్ గయాజుద్దీన్ హర్షద్ బాబూ తదితరులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన సామాజిక కార్యకర్తలు సంఘాలు






**ఢిల్లీ, ఏప్రిల్ 3:** తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు శాసనసభలో ఆమోదం తెలిపి పార్లమెంటుకు పంపించిన సందర్భంగా పార్లమెంటులో బిల్లును పాస్ చేసి షెడ్యూల్ తొమ్మిది లో చేర్చి ఎలాంటి ఆటంకాలు లేకుండా తిరిగి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ కి పంపించాలని జంతర్ మంతర్ వద్ద సత్యా గ్రహ దీక్ష ఆమరణ నిరాహార దీక్షచెస్తూన్నా బత్తుల సిద్దేశ్వర పటేల్ పర్వత సతీష్ కుమార్ పటేల్ గారిని అరెస్టు చేశారు అయినా వదలకుండా మూడు రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు భత్తుల సిద్దేశ్వర్ ఢిల్లీలో తెలంగాణ భవన్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్రం నుంచి పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు వచ్చి సంఘీభావం తెలుపుతూ మూడురోజులుగా నిరాహార దీక్షకు మద్దతుగా ఓబీసీ ఇంటర్నేషనల్ ఇంటలెక్చువల్ ఫోరం జాతీయ అద్యక్షుడు ఆళ్ళ రామకృష్ణా, మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ భద్రయ్య, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,హిందూ బీసీ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ పటేల్, ఓబీసీ అజాద్ సంఘం అధ్యక్షుడు జక్కని సంజయ్ అంబేద్కర్ అజాద్ సంఘం అధ్యక్షుడు, కొంగర నరహరి, చాపర్తి కుమార్ సామాజిక విప్లవోద్యమ నాయకులు బండారి గంగాధర్, సామాన్య కార్యకర్త గడ్డం మెహన్ రెడ్డి, రషీద్ ద్రవిడ, డాక్టర్ పరికిపండ్ల అశోక్ బీసీ సంఘం జాతీయ అద్యక్షుడు, జాజుల శ్రీనివాస్ గౌడ్,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, రామగుండం ఎంఎల్ఏ రాజ్ ఠాకూర్, తదితరులు సంఘీభావం ప్రకటించారు

## కార్మికుల శ్రమదోపిడితోనే ఆర్ఎఫ్సిఎల్‌కు లాభాలు..!

**• కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె తప్పదు: అంబటి నరేష్**

**గోదావరిఖని:ఏప్రిల్ 3:** ఆర్ఎఫ్సిఎల్ లో అన్ని విభాగాల కార్మికుల శ్రమదోపిడితోనే సంస్థకు లాభాలు వచ్చాయని, వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వార్షిక లాభాల నుండి శ్రమకు తగ్గ బొనస్ ప్రతి కార్మికునికి ప్రకటించాలని ఆర్ఎఫ్సిఎల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు అంబటి నరేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ, కార్మికుల సమస్యలు శ్రమకు తగ్గ జీతభత్యాలపై పలు పెండింగ్ సమస్యలపై రీజినల్ లేబర్ కమిషనర్ కి వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఏప్రిల్ 8లోగా యాజమాన్యంతో చర్చించి సమస్య పరిష్కారానికి కమిటీని వేసి పరిష్కరిస్తామని యాజమాన్యం తెలిపిందని, ఎనిమిదిలోగా సమస్య పరిష్కరిం చకుంటే ఏ క్షణమైన సమ్మె చేయడానికి కూడా వెనుకాడమని హెచ్చరించారు. అలాగే సంస్థలో అవినీతి అధికారులు పెట్రేగిపోతున్నారని అక్రమ వసూళ్లకు పాల్పడుతూ... ఉద్యోగాలు పెట్టిస్తామని మోసం చేస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కోట రూపేష్, గుడికందుల సతీష్, ఆడెపు రమేష్, వెంగళ శ్రీను, మర్రి రాము, బత్తుల రామన్న, చింతల ప్రవీణ్, సతీష్, శ్రీకాంత్, రాకేష్, నల్గొండ సతీష్ పాల్గొన్నారు.

# రీజనల్‌లో నెంబర్ వన్ స్థానానికి చేరువలో తొర్రూరు డిపో

**• బస్టాండును డిపోను ఆకస్మిక తనిఖీ చేసిన ఆర్ఎం • పనుల విషయంలో శభాష్ అనిపించుకున్న డిపో మేనేజర్, స్టేషన్ మేనేజర్**

**• బస్టాండ్ విషయంలో పలు సూచనలు ఇచ్చిన ఆర్ఎం • మహబూబాబాద్ జిల్లాలోని తొర్రూరు టీజీఎస్ఆర్టిసి బస్సు డిపో మరియు బస్టాండ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన రీజినల్ మేనేజర్ విజయ భాను**

**తొర్రూరు ప్రతినిధి,ఏప్రిల్ 3 :** తొర్రూరు డిపో గ్యారేజ్‌లో ఉద్యోగులు ఆరోగ్య వంతులుగా ఉన్నారా అని తెలుసుకొని, ఆరోగ్యాలు సరిగ్గా చూసుకొని ఎవరి పనులు వాళ్ళ సమర్థవంతంగా నిర్వర్తించాలని ఏలాంటి బ్రేక్ డౌన్లు లేకుండా చూసుకోవాలని కోరారు. డిఎం పద్మావతి బస్సు డిపోలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ డిపోలోని బస్సులను ఎలాంటి బ్రేక్ డౌన్ లేకుండా చూసుకుంటున్నారని డిపో ను సమర్థంగా నడిపిస్తున్నారని కొనియాడారు. డిపోలో విధులు నిర్వహిస్తున్న మెకానిక్లను పిలిచి వారి సమస్యలను తేల్చుకొని బస్సులను బ్రేక్ డౌన్ కాకుండా చూసుకునే బాధ్యత మీ పైనే ఉందని అన్నారు. అనంతరం బస్సు డిపోలో డీఎం పద్మావతి తో పాటు అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి డిపోలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆదాయాన్ని పెంచే



విషయంలో ఎలాంటి మెలకువలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. బస్టాండ్ ను సందర్శించిన రీజినల్ మేనేజర్, డిఎం మరియు సంబంధిత అధికారులతో అన్ని ప్రాంతాలను తిరిగారు. బస్టాండ్ లో నెలకొని ఉన్న కొన్ని సమస్యలను పిసిడబ్ల్యు న్యూస్ జర్నలిస్టు మనోహర స్వామి ఆర్ ఎం దృష్టికి తీసుకువెళ్లిన విషయాలు నెంబర్ వన్ ప్లాట్ ఫారం హన్మకొండ వెళ్లే వైపు బస్సులకు స్థలం సరిపోవడం లేదని ప్రయాణికులు పడే అవస్థలను గమనించి మరొక రెండు ప్లాట్ ఫారాలను ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. బస్టాండ్ లోనికి వస్తున్న విద్యుత్ బస్సులు డ్రైవర్లు ప్రయాణికులకు సహకరించటం లేదని తెలుపటంతో సానుకూలంగా స్పందించిన డి ఎం తో చర్చించి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని అన్నారు. బస్టాండ్ లోని బైక్ స్టాండ్ కు మరికొంత స్థలాన్ని కేటాయించే విషయంలో ఆలోచన చేస్తున్నామని అన్నారు. బస్టాండ్ లోనికి వచ్చే బస్సుల వద్ద ప్రయాణికుల కొరకు కొన్ని బెంచీలను అమర్చాలని కోరారు.




బస్టాండ్ లో పరిశుభ్రత చూసి ఎలాంటి సమస్యలు లేకపోవడంతో స్టేషన్ మేనేజర్ మల్లికార్జున్ శభాష్ అని మెచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎం ఎఫ్ విజయ్ కుమార్ , ఏ ఎమ్ ఎఫ్ రమేష్, ఉద్యోగస్తులు, మెకానికులు, పోలీసు సెక్యూరిటీ, పాల్గొన్నారు.

# అనుకున్నామంటే పనులు కావాల్సిందే!.

**• పాలకుర్తి చౌరస్తాను ఆకస్మిక తనిఖీ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుకు తక్షణ చర్యలు..**

**తొర్రూరు ప్రతినిధి, ఏప్రిల్ 3:** పాలకుర్తి మండల కేంద్రంలోని చౌరస్తాలో ఎటు చూసినా ప్రమాదకర స్థాయి నెలకొని ఉన్నది. కథ కొద్ది రోజుల క్రితం చౌరస్తాలో సూచన బోర్డులు లేక ఒక లారీ వ్యాపార సముదాయంలోకి దూసుకు వెళ్లిన సంఘటన అందరిని కాల్చివేసింది. ఆ సమయంలోనే అక్కడికి ప్రజలందరూ వ్యాపారస్తులు కలిసి ఎమ్మెల్యే యశస్విని దృష్టికి తీసుకువెళ్లారు. గురువారం ఉదయం ఎమ్మెల్యేకు విషయాన్ని తెలుపగా పగలు చౌరస్తా ప్రాంతాన్ని తిలకించారు వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేయగా సాయంత్రం వరకు స్పీడ్ స్పీకర్ల ఏర్పాటు సూచన బోర్డులను ఏర్పాటు చేయించడంతో ప్రజలందరూ ఎమ్మెల్యేకు ప్రశంసల జల్లు కురిపించారు. ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు భద్రతపై స్థానికుల నుంచి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి, సంబంధిత అధికారులను చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ పాలకుర్తి చౌరస్తా ప్రతినిత్యం రద్దీగా



ఉండే ప్రదేశం ఇక్కడ రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ట్రాఫిక్ నియంత్రణ కోసం అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. ప్రజల భద్రతే మా ప్రాధాన్యత. అధికారులే కాక, ప్రతి ఒక్కరూ భద్రత నియమాలను పాటించి, భద్రతా ప్రమాణాలను అనుసరించాలి. అని అన్నారు.ఎమ్మెల్యే ఆదేశించగానే అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి, సాయంత్రానికి కొత్త స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు పనులు ప్రారంభించడంతో వ్యాపారస్తులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గతంలోని పాలకులకు ఎన్ని మాటలు ఎన్ని మాట



లు చెప్పిన మరిచిపోయేవారు. కానీ, ప్రస్తుత ఎమ్మెల్యే చెప్పింది చెప్పినట్టుగా అమలు చేయిస్తున్నారు. ప్రజల కోసం పట్టు వదలని నాయకురాలిగా నిలుస్తున్నారు అంటూ ప్రజలు ప్రశంసలు కురిపించారు. ఈ తనిఖీలో ప్రముఖ అధికారులు, ట్రాఫిక్ శాఖ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు, స్థానికులు పాల్గొన్నారు. పాలకుర్తి అభివృద్ధిలో ఎమ్మెల్యే తీసుకుంటున్న చొరవ ప్రజలకు మరింత విశ్వాసాన్ని కలిగిస్తోందని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## 400 ఎకరాలు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందాలి

**హైదరాబాద్, ఏప్రిల్ 3:** లమా ఖాన్ లో మహిళా సంఘాలు, ట్రాన్స్ జెండర్స్ జెఏసి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జి ఖండిస్తూ సమావేశం జరిగింది.. 1973లో ఇందిరా గాంధీ ప్రత్యేక చట్టం ద్వారా 2300 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి దారా దత్తం చేశారు. ఇందులో 400 ఎకరాలు చంద్రబాబు నాయుడు ఐ ఎన్ జి భారతకు అప్పగించగా తర్వాత వచ్చిన వైఎస్ ప్రభుత్వం దాన్ని అక్రమం అని కోర్టులో వేశాడు. ఈ మధ్యనే 2024లో ఈ భూమి ప్రభుత్వానికి చెందిందే అని కోర్టు ఆర్డర్ రావడంతో రేవంత్ ప్రభుత్వం ఈ భూములను అక్రమంగా అమ్మడానికి మొన్న ఆదివారం బుల్డోజర్లతో అక్కడ చెట్లను తొలగిస్తుండగా విద్యార్థులు దీన్ని తీవ్రంగా నిర సించారు. అమ్మాయిల బట్టలు లాగి కొట్టగా, ఎంతోమంది గాయపడ్డారు.దీన్ని నిరసిస్తూ తెలంగాణ ప్రభుత్వ చర్యలు ఖండిస్తూ ప్రజా సంఘాలు సమావేశం మై వెంటనే పోలీసులను యూనివర్సిటీ నుండి పంపించి వేయాలని, బుల్డోజర్లతో జీవవైవిద్యాన్ని నాశనం చేయడం పర్యావరణానికి మంచిది కాదని ఈ 400 ఎకరాలు విశ్వవిద్యాలయ కొరకు మాత్రమే వాడాలని సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాలు, వ్యక్తులు అభిప్రాయపడ్డారు.OU , TISS , EFLUలు విద్యార్థులు పాల్గొని HCU విద్యార్థులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపారు. HCU నుండి పాల్గొన్న ఆకాష్, త్రివేణి తమ పోరాటాన్ని ఎట్టి పరిస్థితుల్లో ఆపేది లేదని తెలిపారు. సీఎంఎస్ జ్యోతి, పిఓడబ్ల్యూ సంధ్య, స్వతంత్ర జర్నలిస్టు సజయ, ఆంధ్రజ్యోతి మాజీ ఎడిటర్ కె. శ్రీనివాస్, రమా మేల్కోటే, హైకోర్టులో పిటిషన్ వేసిన పర్యావరణవేత్త బాబురావు, వీక్షణం వేణుగోపాల్ తదితరులు పాల్గొని విద్యార్థుల పోరాటానికి మద్దతు తెలిపారు




## ఆలయ నిర్మాణానికి వీరాళం

**• అందజేసిన బీరహెూలు నిర్మల త్రిలోక రెడ్డి.**

**చిట్యాల, ఏప్రిల్ 3 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామంలో శిధిలావస్థకు చేరుకున్న శివాలయాన్ని పునర్నిర్మించేందుకు గ్రామస్తులంతా కంకణ బద్దులయ్యారు. కాగా గుడి నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు పూనుకున్న గ్రామ కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి నేతృత్వంలో ఆలయ కమిటీ సభ్యులంతా శివాలయ పునర్నిర్మాణానికి విరాళాలు సేకరిస్తున్నారు. ఈ క్రమంలో చిట్యాల మండల కేంద్రానికి చెందిన పుణ్య దంపతులు బీరవోలు నిర్మల-త్రిలోక రెడ్డి దంపతులు శివాలయ పునర్నిర్మాణానికి 2,00,116 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ భక్తితో భగవంతుని పూజిస్తే కోరిన కోరికలు తీరుతాయని, ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలన్నారు. గ్రామస్తులందరూ ఐక్యతతో పునర్నిర్మించుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ సభ్యులు మోత్కూరి నరేష్,. సర్వ శరత్, మందల రాఘవరెడ్డి, కొక్కుల సారంగం, తీగల నాగరాజు, తిప్పన వేణి రవి, బొమ్మ శంకర్ గౌడ్, అనగాని రాజయ్య, మోత్కూరి రాజు, కాల్వ సమ్మిరెడ్డి, చెక్క నర్సయ్య, శివాలయ ప్రధాన అర్చకులు రఘునందన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# హద్దుల్లో ఉంటూ..పాలన సాగించాలి!



ప్రజాసంక్షేమం, అభివృద్ధి గాలికి పోయింది. ఎవరు అధికారంలో ఉన్నా తమకు అనుకూలమైన పనులు నెరవేర్చుకోవడంలో బిజీగా ఉన్నారు. అన్నీ రాజకీయాల చుట్టే తిరుగుతున్నాయి. ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీం తీర్పు రిజర్వ్ చేసింది. ఏం తీర్పు రాబోతోందో అన్నది సర్వత్రా ఉత్కంఠగా ఉంది. గతంలో ఉన్నట్లుగానే చట్టాలు ఉన్నాయని, కొత్తగా ఉప ఎన్నికలు రావడానికి అవకాశం లేదని సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా వ్యాఖ్యలు చేశారు. దీనిపైనా సుప్రీం ధర్మాసనం ఘాటు వ్యాఖ్యలు చేసింది. సిఎంకు నియంత్రణ లేదా అని ప్రశ్నించింది. అంటే నేతలు ఏం మాట్లాడుతున్నారో వారికి అర్థం కావడం లేదు. ఇకపోతే బిసి రిజర్వేషన్లపై ఢిల్లీ వేదికగా మొత్తం ప్రభుత్వమే తరలి వెళ్లి ధర్నా చేసింది. సిఎం రేవంత్ సహా మంత్రులు, కాంగ్రెస్ పరివారం వెళ్లింది. నిజానికి ఇదంతా ఓ పద్దతి ప్రకారం జరగాల్సిన వ్యవహారం. రాజ్యాంగ విలువలు, నిబంధనలతో కూడుకున్న విషయం. దీనిపై తేల్చండి అంటూ..ఢిల్లీకి వెళ్లారు. ధర్మయుద్ధం అంటూ పెద్దపెద్ద మాటలు మాట్లాడారు. కాంగ్రెస్ తాను ఇచ్చిన,ఇస్తున్న హామీలకు కేంద్రాన్ని బాధ్యులుగా చేసి విమర్శలు చేయడం సరికాదు. ఇకపోతే హైదరాబాద్‌కు ధీటుగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ఇప్పటికే రేవంత్ రెడ్డి ప్రకటించారు. అక్కడ పరిశ్రమలు, ఐటి సంస్థలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. మరి కొత్తగా ఇప్పుడు వివాదంలోకి వచ్చిన 400 ఎకరాల్లో ఐటి పార్కులు అభివృద్ధి చేస్తామని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క చెప్పడం దారుణం కాక మరోటి కాదు. ఓ వైపు ఆందోళనలు జరుగు తున్నా, సుప్రీం విచారణ చేస్తున్నా ఇలాంటి వ్యవహారాల్లో సంయమనం పాటించడంలో పాలకులు విఫలం అవుతున్నారు. నిజానికి ఈ 400 ఎకరాలను అర్జంటుగా అమ్మి డబ్బులు చేసుకోవాలన్న ఆత్రుత పాలకుల్లో ఉంది. ఇకపోతే బిఆర్ఎస్ నేతలు గత పాపాలను వదిలి కొత్తగా కాంగ్రెస్ మాత్రమే పాపాలు చేస్తున్నదన్న రీతిలో తెగ రెచ్చిపోయి మాట్లాడుతున్నారు. దీంతో తమ పాపాల తాలూకు వాసనలు రాకుండా చూసుకోవాలన్న పనిలో పడ్డారు. అందుకే విపక్ష బిఆర్ఎస్ తాను చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు నానా తంటాలు పడుతోంది. గతంలో చేసిన తప్పులు ఒక్కొక్కటిగా బయటపడడంతో ఎదురుదాడి మంత్రం ప్రయోగిస్తోంది. తామంతా సుద్దపూసలం అన్నట్లుగా కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులు పాడిందే పాటగా పాడుతున్నారు. ఓ వైపు దర్యాప్తు సంస్థలు ఒక్కో అవినీతి పుట్టను తవ్వి పెడుతున్నారు. ఫోన్ ట్యాపింగ్, ప్రాజెక్టుల కుంభకోణాలు,అవినీతి, ధరణి ఇలా ఒక్కటేమిటి అనేక రకాలుగా అవినీతి చెదను గుర్తించారు. వారి పదేళ్ల పాలనలో వందేళ్ల విధ్వంసం జరిగిందని విమర్శలు వచ్చాయి. గతంలో కరెంట్, మంచినీళ్లు, సాగునీటి ఆందోళనలను పత్రికల్లో రాకుండా, సోషల్ మీడియాలో రాకుండా మేనేజ్ చేసిన ఘనులు వీరు. ఏదైనా వార్త వస్తే విలేకర్లపై కేసులు పెట్టారు.ఈ క్రమంలో గతంలో, ఇప్పుడు అందరినీ కలుపుకుని అవినీతికి పాల్పడ్డ చెదపురుగులను ఏరిపారేయాల్సిందే. అలాగే రాజకీయంగా వారిని ఎండగట్టాల్సిందే. ప్రజలు నేరుగా బాధితులు కనుక ..ఈ విషయంలో ప్రజలే తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలి. ఇప్పుడున్న పరిస్థితుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో సమతుల్యతను పాటిస్తూ.. ముందుకు సాగాలి. ప్రజాప్రభుత్వమన్న పేరు వచ్చేందుకు కృషి అసలుసిసలు కృషి చేయాలి. ఇంటాబయట విమర్శలను ఎదుర్కొంటున్న క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిజాయితీగా ముందుకు సాగాలి. కఠినంగా వ్యవహరించడం కూడా అలవర్చుకోవాలి. నిర్ణయాలు తీసుకోవడంలో నిక్కచ్చిగా వ్యవహరించాలి. ఎన్నికల హామీలను అమలు చేసేలా వ్యూహాలను అమలు చేసుకోవాలి. ఉచిత పథకాలకు పాతరేయాలి. సన్న బియ్యం ఇస్తున్నామని చంకలు గుద్దుకోకుండా..అర్హులకు అదీ ధరలు పెంచి ఇవ్వాలి. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు కూడా నిజాలు గుర్తించి మసలుకోవాలి. ఎందుకంటే కాంగ్రెస్ ఓ జాతీయ పార్టీ. జాతీయ పార్టీలో పెత్తనం రకరకాలుగా ఉంటుంది. కాంగ్రెస్‌లో స్వేచ్ఛగా బాధ్యతలు నిర్వహించే అవకాశం ఉండదు. సీనియర్లు కావచ్చు..జూనియర్లు కావచ్చు...పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ట పెరేందుకు అవసరమైన మేరకు మాత్రమే నడుచుకుంటే తప్ప ముమ్ముందు కాంగ్రెస్ మరిన్ని విజయాలు సాధించలేదు. బీఆర్ఎస్ పాలనకు.. కాంగ్రెస్ పార్టీ పాలనకు తేడా అన్నది పనుల్లో చూపాలి.ప్రాంతీయ పార్టీ కావడం వల్ల అక్కడ పార్టీ చీఫ్ కేసీఆర్ చెప్పిందే వేదం.. చేసిందే చట్టం. ఆయన ఎవరి మాటా వినాల్సిన పని లేకుండా నిరంకుశంగా పదేళ్లు పాలించారు. పదేళ్లలో ఏం చేశారో ఇప్పుడు చూస్తున్నాం. కరువు వచ్చిందంటే కాంగ్రెస్ తెచ్చిందని బుర్రలేని మాటలు మాట్లాడుతున్నారు. ఇది రైతులు కూడా అర్థం చేసుకోగలరు. సిఎం రేవంత్ కూడా ప్రజలకు ఇచ్చిన హామీలు, చేయాల్సిన పనులు లక్ష్యంగానే ముందుకు సాగాలి. వ్యక్తిగత వ్యవహారాలకు ప్రాధాన్యం ఇవ్వరాదు. మంత్రులు కావచ్చు.. లేదా ఎమ్మెల్యేలు కావచ్చు ప్రజాభీష్టం మేరకు నడుచుకోవాలి. బిఆర్ఎస్ అవినీతిని ఎండగట్టడమే పాలన కాదు. పనులు కూడా చేస్తూ పోవాలని గుర్తించాలి. ఎపిలో జరుగుతున్న అభివృద్ధి పనుల వేగాన్ని గుర్తించాలి. చంద్రబాబు ప్రజల సంక్షేమం కోరి ముందుకు అడుగేస్తున్నారు. పెండింగ్ పనుల్లో వేగం పెంచారు. ఇచ్చినహామీలను అమలు చేస్తూనే ఇవ్వని అనేకానేక పనులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిష్కరించే ప్రయత్నాలు చేపట్టారు. సాగు,తాగునీటి రంగాలను చక్కదిద్దే ప్రయత్నాలను ముమ్మరం చేశారు.వేగంగా సమస్యల పరిష్కారానికి చర్యలకు పూనుకుంటున్నారు. ఈ క్రమంలో వచ్చే వర్షాకాలం నాటికి నీటి నిల్వలు పెంచడం, సాగునీటి రంగాన్ని ఆధునీక రించడం వంటి ప్రణాళికలు సిద్దం చేసుకోవాలి.

# వెట్టి చాకిరిలో ప్రైవేట్ టీచర్లు



## - సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

**హైదరాబాద్,ఏప్రిల్3:** ప్రైవేట్ రంగంలో విద్యారంగ పటిష్టతకు పాటుపడుతూ సామాజిక సేవ చేస్తున్న ప్రైవేట్ టీచర్లను కార్మికులుగా గుర్తించి వారికి పెన్షన్,పిఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని, వారిని కార్మికులగా గుర్తించాలని ప్రైవేట్ పాఠశాలల టీచర్లు కోరుతున్నారు. ఇప్పటు ప్రైవేట్ టీచర్లు అనేక వృత్తిగతమైన ఇబ్బందులు ఎదుర్కొటున్నారు. ఈ క్రమంలో మళ్లీ విద్యావ్యాపారం మొదలయ్యింది. పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దే పెద్ద బాధ్యతను మోస్తున్న ప్రైవేట్ టీచర్లు అంతకుమించిన సమస్యలనూ భరిస్తున్నారు. పనిగంటలు పెంచి, ఇతర పనులను కూడా విధుల్లో చేర్చి ప్రైవేట్ టీచర్లను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ముఖ్యంగా వేసవిసెలవుల్లోనూ విధులు నిర్వహించాలని యాజమాన్యాలు హుకూం జారీ చేస్తున్న తీరు తమను వెట్టి కార్మికులుగా చేస్తోందని అన్నారు. టీచర్లనే సేల్స్ మ్యాన్‌లను చేస్తూ ఇంటింటికి తిరిగి విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఒత్తిడి చేస్తున్నారు. ప్రైవేట్ టీచర్లకు నిబంధనల ప్రకారం ఇవ్వాల్సిన సెలవుల్లోనూ వివక్ష చూపుతున్నాయి వేసవి సెలవులను సైతం యాజమాన్యాలు సరిగా ఇవ్వకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. వేసవి సెలవుల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెంచే పనిని కూడా టీచర్లకే అప్పజెప్పడం దారుణం అన్నారు. వేసవిలో జీతాలుకూడా ఇవ్వడం లేదన్నారు. ధైర్యంచేసి ఏ టీచరైనా ప్రశ్నిస్తే ప్రైవేట్ అంటే ఇలానే ఉంటుందని, ఉంటే ఉండండి లేకుంటే వెళ్లిపోండని హుకూం జారీ చేస్తున్నాయని అంటున్నారు. ప్రైవేట్ టీచర్లు తెలంగాణ రాష్ట్రంలో 3 లక్షల మందికి పైగా ఉన్నారని దాదాపు తెలంగాణలోని 90 శాతం మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత వీరిపై ఉందన్నారు. ఉద్యోగం ఉండాలంటే ఇవన్నీ చేయాలని యాజమాన్యాలు ఆదేశాలు జారీ చేస్తున్నాయి. దీంతో తప్పని పరిస్థితిలో ప్రైవేట్ టీచర్లు అన్ని పనులు చేయాల్సి వస్తుందన్నారు. ప్రైవేట్ టీచర్ల ఉద్యోగ భద్రత గాలిలో దీపం లాంటిదని, ఎప్పుడు ఉంటుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఊడిగం చేస్తున్న ఉద్యోగభద్రత లేదన్నారు. దీంతో అభద్రతా భావంతో ప్రైవేట్ టీచర్ కొట్టుమిట్టాడుతున్నాడు. అసలే అర కొర జీతాలు ఇస్తూ, మరోవైపు అన్ని పనులు నెత్తిన వేస్తూ ఎదురు చెప్పితే ఉద్యోగాలు ఉండవని యాజమాన్యాలు బ్లాక్‌మేల్ చేస్తున్నాయని పలువురు ప్రైవేట్ టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠాలు చెబుతూ, ఇతర రాత పనులు చేస్తూ క్లర్క్‌గా, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు క్యాన్వాసింగ్ కూడా చేస్తూ ప్రచారకర్తలుగా పనులు నిర్వహిస్తున్నారు. దీంతో పనుల ఒత్తిడిలో అసలు పని బోధన చేయలేక పోతున్నామని ప్రైవేట్ టీచర్లు వాపోతున్నారు. వేలరూపాయలను విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వివిధ ఫీజుల పేరుతో యాజమాన్యాలు వసూళ్లు చేస్తూ ఖజానా నింపుకుంటున్నాయి. పాఠశాల ఆస్తులను పెంచుకుం టున్నాయి. కాని అటు విద్యార్థులకు, ఇటు ఉపాధ్యాయులకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. తమ సమస్యలను గతంలో అనేకసం దర్భాల్లో అధికారులకు, మంత్రులకు వివరించినా పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా మహిళా టీచర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నారు. పాఠశాల సాధారణ సమయాలతో పాటు ప్రత్యేక తరగతుల పేరుతో గంటల కొద్దీ క్లాసులు ఏర్పాటు చేయడంతో మహిళా ఉపాధ్యాయులు శారీరక సమస్యలకు గురవుతున్నారు. పి.ఎఫ్, వైద్య, ఇతర సదుపాయాల నిమిత్తం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. తమ సమస్యలపై ఆయన సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చిన అమలు కావడం లేదని అన్నారు.

# పర్యావరణ విధ్వంసం మానాలి




## - ప్రకృతి వైపరీత్యాలతో అతలాకుతలం

న్యూఢిల్లీ,ఏప్రిల్3(ఆర్ఎన్ఎ): పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం,ప్యారిస్ ఒప్పందానికి అనుగుణంగా నడచుకోక పోవడం వంటి కారణాలతో దేశంలో ఏటేలా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ప్లాస్టిక్ వాడకం కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి. దీంతో కాలువలు, నదులు, సముద్రాలు మురికి కూపాలుగా మారాయి. హిమానీ నదాలు కరగి పోతున్నాయి. దీంతో ప్రతికూల వాతావరణ పరిస్థితులు సాధారణం అయ్యాయి. దేశంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు ఏటేటా నమోదవుతున్నాయి. దేశంలో భానుడు భగ్గు మంటున్నాడు. పచ్చదనానికి ప్రాధాన్యం లేకుండా పోయింది. ఏటా మే వచ్చిం దంటే గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు దాటుతుండటంతో ఇండ్ల నుంచి బయటికొచ్చేందుకు జనం జంకుతున్నారు. వేడిగాలుల తీవ్రత అధికంగా ఉంటోంది. ఏటేటా భారీ వర్షాలు కురిసినా లక్షల క్యూసెక్కుల నీరు సముద్రం పాలు కాక తప్పలేదు. సముద్రం పాలు కాకుండా నీటిని ఒడిసి పట్టి తరవాతి కాలంలో ఉపయోగించే ప్రణాళికలు ఇంకా రూపుదిద్దు కోవడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ తరహా ఆలోచనలు చేయక పోవడంతో ఏటా వరదల్లో ప్రజలు మునిగిపోతున్నారు. నదులు ఉప్పొంగినప్పుడు వేలాదిగ్రామాలు వరదల్లో చిక్కుకుంటున్నాయి. వర్షాలు కురిసిన ప్రతిసారీ కృష్ణా,గోదావరి జలాలు మళ్లీ సముద్రం పాలు కాక తప్పడంలేదు. వరదల్లో ప్రజల కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నా పట్టించుకోలేదు. ఉత్తరాదిలో వరదలు ముంచెత్తుతున్నాయి. బీహార్,గుజరాత్,అసోం ,కేరళ తదితర రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాలు, పట్టణాలు వరదనీటిలో మునిగిపో తున్నాయి. వరదలు వస్తే తక్షణ చర్యలు తీసుకునే అవకాశం లేకుండా పోతోంది. నగరాలతో పాటు, సమీప ప్రాంతాల్లో ఉన్నచె రువులను కుంటలను ఆక్రమించుకున్న కారణంగా కుండపోత వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయి. ప్రకృతి విధ్వంసం వల్ల వాతావరణ విపరీత ధోరణులు కానవస్తున్నాయి. వరదలు పంటలను, ప్రజలను నష్టాలపాల్జేశాయి. దేశంలో ఒక ప్రాంతంలో కరువు, మరో ప్రాంతంలో సాధారణ స్థాయి కంటే కొన్ని రెట్ల అధిక వర్షాలు పడటం పర్యావరణ సమస్య తీవ్రతకు సంకేతం. దీనిని అధిగమించే ప్రణాళికలు చేయాలి. పర్యావరణంపై ప్రజల్లో చైతన్యం తీసుకుని రావాలి.



# వేసవి ఎండల్లో అగ్నిప్రమాదాలు

## - అడవుల్లో మంటల నివారణకు చర్యలు

**ఆదిలాబాద్,ఏప్రిల్3:** వేసవి ఎండలు తీవ్రం అవుతున్నందున అగ్నిప్రమాదాలు జరక్కుండా గ్రామాల్లో జాగ్రత్తలు పాటించాలని అధికారులు క్షేత్రస్థాయిలో అధికారులను ఆదేశించారు. అలాగే అడవుల్లో మంటలు చెలరేగకుండా అటవీ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అన్నారు. రైతులు వరి పొలాల్లో చెత్తను కాలబెట్టే సమయంలో సమీప అటవీ సంపదకు నష్టం కలగకుండా ముందస్తు జాగ్రత్తలను తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. వేసవి కాలంలో అటవీ సంపద అగ్నికి ఆహుతి అవుతుందని, దానిని కాపాడేందుకు స్థానిక వీఆర్వోలు చర్యలు తీసుకోవాలని గ్రామ సంరక్షణ కమిటీలు, వీఆర్వోలు గ్రామంలోని వారందరికీ అటవీసంపద కాపాడుకునే అంశాన్ని వివరించాలన్నారు. ఇకపోతే ఎండాకాలంలో విద్యుత్ వైర్లు ఒకదానికొకటి రాపిడి కావడంతో నిప్పురవ్వలు ఎగిసి పడి ఎండిన ఆకులపై పడి మంటలు వ్యాపించే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇలాంటి ఘటన లపై గతంలోనూ ముందస్తు హెచ్చరికలుచేశారు. గ్రామ పటాలు, రైతుల భూములు తదితర వివరాలు దగ్గర పెట్టుకుని ప్రమాదం జరిగిన వెంటనే వెళ్లేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు తహసీల్దార్లకు తెలియజేయాలని సూచించారు. ఆ తర్వాత మండల నివేదికలను డీఆర్వోకు సమర్పించాలని ఆదేశించారు.



# ప్రత్యర్థిని గట్టిగా దెబ్బకొట్టిన సిరాజ్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును తమ సొంత గడ్డపై గుజరాత్ టైటాన్స్? చిత్తుగా ఓడించింది. బుధవారం జరిగిన ఈ మ్యాచ్?లో గుజరాత్ 8 వికెట్ల తేడాతో నెగ్గింది. గుజరాత్? బౌలర్ మహమ్మద్ సిరాజ్ ప్రత్యర్థిని గట్టిగా దెబ్బకొట్టాడు. మూడు వికెట్లతో సత్తా చాటి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'?గా ఎంపికయ్యాడు. అయితే సిరాజ్ గత సీజన్ వరకూ ఆర్సీబీతోనే కలిసి ఆడాడు. ఇదే చిన్నస్వామి మైదానంలోనే ప్రాక్టీస్‌తో పాటు వికెట్లు కూడా తీశాడు. ఇప్పుడు వాళ్లకే ప్రత్యర్థిగా బరిలోకి దిగి తన ఫైర్ చూపించాడు. మూడో ఓవర్?లోనే యంగ్ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ (4)ను క్లీన్ బౌల్డ్ చేసి వికెట్ల వేట ప్రారంభించాడు. ఆ తర్వాత డేంజర్ బ్యాటర్ ఫిల్ సాల్ట్? లివింగ్ స్టోన్?ను పెవిలియన్ చేర్చి ప్రత్యర్థిని దెబ్బ కొట్టాడు. సిరాజ్ దెబ్బకు ఆర్సీబీ మూడు కీలక వికెట్లు కోల్పోయింది. ఇలా గుజరాత్ విజయంలో సిరాజ్ కీలక పాత్ర పోషించాడు. ఆర్సీబీతో ఉన్న అనుబంధాన్ని సిరాజ్ గుర్తుచేసుకున్నాడు. 'నేను ఇక్కడ ఏడేళ్లు ఆడాను. నా జెర్సీ రెడ్ నుంచి బ్లూ కి మారిపోయింది. ఇక్కడికి వచ్చాక కాస్త ఎమోషనల్ అయ్యాను. కానీ, బౌలింగ్ చేస్తున్నప్పుడు ఇవేవీ ఆలోచించను. నేను రొనాల్డో ఫ్యాన్?. అందుకే వికెట్ తీసిన సమయంలో అలా సెలబ్రేట్ చేసుకుంటున్నా. ఇంటర్నేషనల్ క్రికెట్?కు బ్రేక్ వచ్చినప్పుడు నా తప్పులు తెలుసుకున్నా. ఫిట్‌నెస్‌పై వర్కౌట్ చేశా' అని సిరాజ్ పేర్కొన్నాడు.

# వైరల్‌గా మారిన శుభ్‌మన్ గిల్ పోస్ట్

చిన్నస్వామి వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై గుజరాత్ టైటాన్స్? ఘన విజయం సాధించింది. బుధవారం జరిగిన మ్యాచ్?లో గుజరాత్ 8 వికెట్ల తేడాతో నెగ్గింది. ఆర్సీబీ నిర్దేశించిన 170 పరుగుల లక్ష్యాన్ని గుజరాత్ 17.5 ఓవర్లలోనే ఛేదించింది. అయితే మ్యాచ్ అనంతరం గుజరాత్ కెప్టెన్ శుభ్?మన్ గిల్ షేర్ చేసిన పోస్ట్ వైరల్?గా మారింది. ఇది విరాట్ కోహ్లీకి కౌంటర్ ఇస్తున్నట్లుగా ఉందంటూ నెటిజన్లు అభిప్రాయడుతున్నారు. 170 పరుగుల ఛేదనను గుజరాత్ దీటుగానే ఆరంభించింది. కానీ, అంతలోనే? 4.4 ఓవర్ వద్ద తొలి వికెట్ కోల్పోయింది. భువనేశ్వర్ కుమార్ బౌలింగ్?లో ఓపెనర్ గిల్ (14 పరుగులు) క్యాచౌట్?గా పెవిలియన్ చేరాడు. అయితే గిల్ ఔటైనప్పుడు విరాట్ కోహ్లీ గట్టిగా అరుస్తూ సెలబ్రేట్ చేసుకున్నాడు. ఆ సమయంలో ప్రేక్షకుల అరుపులతో స్టేడియం ఒక్కసారిగా మార్మోగిపోయింది. మీటర్?పై శబ్దం 126 డెబిబుల్స్?గా? నమోదైంది. అయితే తాను ఔటైన సందర్భంలో ప్రత్యర్థి జట్టు అతిగా సంబరాలు చేసుకోవడంపైనే గిల్? కౌంటర్ ఇచ్చాడని అభిమానులు కామెంట్ చేస్తున్నారు.'ఈ గ్రౌండ్?లో



ఆర్సీబీని 170 పరుగుల్లోపే కట్టడి చేయడం బాగుంది. పిచ్ కూడా ఒక్కోసారి ఒక్కోలా స్పందిస్తుంటుంది. ఇక్కడ 250o స్కోర్ చేసే ఛాన్స్ కూడా అయితే త్వరగా వికెట్లు తీస్తేనే ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించేందుకు వీలుంటుంది. తొలి 8 ఓవర్లలో ఫాస్ట్ బౌలర్లకు మంచి ఆరంభం దక్కింది. త్వరగా ఆర్సీబీ వికెట్లు తీస్తేనే మ్యాచ్‌పై పట్టు దొరుకుతుందని భావించాం. మా బౌలర్లు కూడా అలాగే శ్రమించారు. పిచ్‌ను బట్టి మా బ్యాటింగ్‌లో మార్పులు చేసుకున్నాం' అని మ్యాత్ తర్వాత గిల్ పేర్కొన్నాడు. తాజా మ్యాచ్?తో గుజరాత్?కు రెండో విజయం సాధించింది. ప్రస్తుతం 4 పాయింట్లతో నాలుగో స్థానంలో కొనసాగుతోంది. మరోవైపు మూడింట్లో రెండు మ్యాచ్?ల్లో గెలుపుతో ఆర్సీబీ ఖాతాలో కూడా 4 పాయింట్లు ఉన్నాయి. మెరుగైన రన్?రేట్ కారణంగా ఆర్సీబీ మూడో స్థానంలో ఉంది.

# యూపీ స్కామ్‌లో చిక్కుకున్న షమీ సోదరి

భారత వెటరన్ పేసర్ మహ్మద్ షమీ పేరు అనుకోకుండా వివాదంలోకి వచ్చింది. తన కుటుంబ సభ్యులు స్కామ్ కు పాల్పడినట్లుగా తేలడంతో, షమీ పేరును యూస్ చేసి వార్తా కథనాలు ప్రచురితమవుతున్నాయి. ఈ ఘటన ఉత్తరప్రదేశ్ లోని అమ్రోహాలో జరిగింది. తాజాగా దీనిపై అధికారులు, పోలీసులు విచారణ చేస్తున్నారు. ఇంతకీ ఏం జరిగిదంటే.. యూపీలోని అమ్రోహాలో షమీ సోదరి షబీనా నివాసం ఉంటోంది. అయితే మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా పని చేయకుండానే షబీనా కుటుంబం డబ్బులు తీసుకుంటోందని వెలుగులోకి వచ్చింది. దీనిపై విచారణ జరిపిన అధికారలకు ఇవి నిజమేనని తెలిసింది. దీంతో షబీనా, ఆమె భర్త ఘజన్వీ, ఆమె బావలు ఆమిర్ సుహైల్, నస్రుద్దీన్, షేక్ లతోపాటు ఈ స్కామ్ కి ప్రధాన సూత్రధారి అయిన షబీనా అత్త, ఆ గ్రామ పెద్ద గులే ఆయేషా, అమె కొడుకులు, కూతుర్లపై కేసు నమోదు చేయమని జిల్లా మెజిస్ట్రేట్ నిధి గుప్తా వాట్స్ అదేశించారు. నిజానికి ఈ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేయనప్పటికీ, షబీనా అండ్ కో అంతా 2021 నుంచే జాబు కార్డుల్లో పేరు నమోదు చేసుకుని, నిధులు తీసుకుంటున్నట్లు తేలింది. ఇదంతా షబీనా అత్త ఆయేషా పర్యవేక్షణలోనే జరిగినట్లు తెలుస్తోంది. అయితే ఎంతమొత్తం దుర్వినియోగం అయింది మాత్రం తెలియడం లేదు. అయితే ఈ నిధులను తిరిగి వారి నుంచి రాబట్టడానికి ప్రయత్నిస్తామని అధికారులు చెబుతున్నారు. దీనిపై లోతైన విచారణ చేస్తున్నామని, త్వరలోనే ఇది కొలిక్కి వస్తుందిని పేర్కొన్నరు. ఇక ఈ స్కామ్ లో అధికార్ల పాత్రపైన దర్యాప్తు జరుగుతోంది. స్థానిక విలేజ్ డెవలప్మెంట్ అధికారి, అసిస్టెంట్ ప్రొగ్రామ్ ఆఫీసర్, ఆపరేటర్, గ్రామ్ ప్రధాన్, ఆమె అనుచరులపైనా దర్యాప్తు జరుగుతోందని సమాచారం. ఇక తాజా ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. ఒక ఇండియన్ క్రికెటర్ కుటుంబ సభ్యులు ఇలాంటి స్కామ్ కు ఎలా పాల్పడ్డారాని సోషల్ మీడియాలో నెటిజన్లు తిట్టి పోస్తున్నారు. ఇక, షమీ వ్యక్తిగత జీవితం కూడా ఇబ్బందులో ఉన్న సంగతి తెలిసిందే. అతని భార్య ఇష్రాత్ జహాన్.. షమీపై ఫిక్సింగ్ ఆరోపణలు సహా చాలా చేసి, విడాకులకు ప్రయత్నిస్తోంది. అలాగే అతడు, అతని కుటుంబ సభ్యులపై డొమెస్టిక్ వైలెన్స్ కేసులు పెట్టినట్లు సమాచారం. షమీ ఏకైకా కుమార్తె కూడా ఇష్రత్ ఆధీనంలోనే ఉంది. 2023లో గాయం బారిన పడి, గతేడాదే టీమిండియా లోకి అడుగు పెట్టిన షమీ.. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ సాధించిన భారత తుది జట్టులో సభ్యునిగా ఉన్నాడు. ఐపీఎల్లో తన ప్రస్తుతం సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. గురువారం డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ తో కోల్ కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా సన్ రైజర్స్ మ్యాచ్ ఆడనుంది.

# అత్యధిక వికెట్లు తీసిన పేసర్ల జాబితాలో భువీ

ఐపీఎల్ 2025లో జరిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో, భారత అనుభవజ్ఞులైన పేసర్ భువనేశ్వర్ కుమార్ చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన పేసర్ల జాబితాలో భువి మూడో స్థానాన్ని దక్కించుకున్నాడు. చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో, తొలుత బ్యాటింగ్ చేసిన ఆతిథ్య జట్టు 169 పరుగులు చేసింది. అనంతరం గుజరాత్ టైటాన్స్ బ్యాటింగ్ ప్రారంభించగా, భువనేశ్వర్ కుమార్ తన స్వింగ్ బౌలింగ్‌తో మొదటి బ్లోనే ఇచ్చాడు. పవర్‌ప్లేలో గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను అవుట్ చేసి, జట్టుకు కీలకమైన ముందంజ అందించాడు.ఐదో ఓవర్ నాలుగో బంతికి గిల్ భారీ షాట్ ఆడాలని ప్రయత్నించాడు. అయితే, బాల్ మిస్టైమ్ అవ్వడంతో లియామ్ లివింగ్‌స్టోన్ అద్భుతమైన క్యాచ్ పట్టి అతన్ని పెవిలియన్‌కు పంపాడు.ఈ వికెట్‌తో, భువనేశ్వర్ ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన పేసర్ల జాబితాలో డ్వేన్ బ్రావో రికార్డును సమం చేశాడు. ఇప్పుడు భువనేశ్వర్ కుమార్ 183 వికెట్లతో బ్రావో సరసన చేరాడు. భువనేశ్వర్ తక్కువ మ్యాచ్‌ల్లోనే ఈ ఘనత సాధించడంతో ఇది మరింత ప్రత్యేకంగా మారింది. అతడు 178 ఇన్నింగ్స్‌ల్లో 183 వికెట్లు తీసి, 158 ఇన్నింగ్స్‌ల్లో 183 వికెట్లు తీసిన బ్రావోతో సమంగా నిలిచాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్లు:1. యుజ్వేంద్ర చహల్ %–% 206 వికెట్లు (161 ఇన్నింగ్స్‌లు) 2. పియూష్ చావ్లా %–% 192 వికెట్లు (191 ఇన్నింగ్స్‌లు) 3. డ్వేన్ బ్రావో %–% 183 వికెట్లు (158 ఇన్నింగ్స్‌లు) 4. భువనేశ్వర్ కుమార్ %–% 183 వికెట్లు (178 ఇన్నింగ్స్‌లు) 5. రవిచంద్రన్ అశ్విన్ %–% 183 వికెట్లు (211 ఇన్నింగ్స్‌లు) 6. సునీల్ నరైన్ %–% 181 వికెట్లు (177 ఇన్నింగ్స్‌లు)ఈ జాబితాలో భువనేశ్వర్ కుమార్, బ్రావో, రవిచంద్రన్ అశ్విన్ సమంగా ఉన్నా, భువీ తక్కువ ఇన్నింగ్స్‌ల్లో ఈ ఘనత సాధించడం ప్రత్యేకమైన విషయం. ఇక భువీ తన ఫామ్ కొనసాగిస్తే, ఈ లీగ్‌లో అత్యధిక వికెట్ల వేటలో మరింత పైకి వెళ్లే అవకాశం ఉంది.ఈ అరుదైన భువనేశ్వర్ రికార్డు ఐపీఎల్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోనుంది. ప్రస్తుతం %=జదీ%–గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో అతడి అద్భుతమైన ప్రదర్శన ఫ్యాన్స్‌ను ఉత్సాహపరుస్తోంది. భువీ ఇప్పటికీ భారత క్రికెట్‌కు విలువైన బౌలర్ అని ఈ రికార్డుతో మరోసారి రుజువయ్యింది!ఇరుజట్ల ప్లేయింగ్–11రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు: రజత్ పాటిదార్ (కెప్టెన్), ఫిల్ సాల్ట్, విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, లియామ్ లివింగ్‌స్టోన్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), టిమ్ డేవిడ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, యశ్ దయాల్.ఇంపాక్ట్ ప్లేయర్స్: సుయాష్ శర్మ, రసిఖ్ దార్ సలామ్, మనోజ్ భాండాగే, జాకబ్ బెతేల్, స్వప్నిల్ సింగ్.గుజరాత్ టైటాన్స్: శుభ్‌మాన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, జోస్ బట్లర్, షారుక్ ఖాన్, రాహుల్ తెవాటియా, అర్షద్ ఖాన్, రషీద్ ఖాన్, సాయి కిషోర్, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఇషాంత్ శర్మ.ఇంపాక్ట్ ప్లేయర్స్: మహిపాల్ లోమ్రోర్, గ్లెన్ ఫిలిప్స్, అనుజ్ రావత్, వాషింగ్టన్ సుందర్, షెర్ఫాన్ రూథర్‌ఫోర్డ్.





# ఒంటిచేత్తో అదిరిపోయే క్యాచ్

**• బాబర్ అజామ్ ఫీల్డింగ్ ప్రతిభకు అభిమానులు ఫిదా**

హామిల్టన్‌లోని సెడాన్ పార్క్ వేదికగా పాకిస్తాన్, న్యూజిలాండ్ మధ్య జరిగిన రెండో వన్డేలో పాకిస్తాన్ తడబడ్డప్పటికీ, బాబర్ అజామ్ తన అద్భుతమైన ఫీల్డింగ్‌తో అందరి దృష్టిని ఆకర్షించాడు. బ్యాటింగ్‌లో నిలకడగా రాణించే బాబర్, ఫీల్డింగ్‌లోనూ తన సత్తా చాటుతూ అద్భుతమైన ఒంటిచేత్తో క్యాచ్‌తో అభిమానులను ఉర్రూతలూగించాడు. ఈ క్యాచ్‌ను చూసిన అభిమానులు, మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు ఆశ్చర్యానికి గురయ్యారు. "ఇది క్యాచ్ ఆఫ్ ది సెంచరీ!" అని పలువురు ప్రశంసించారు. న్యూజిలాండ్ టాప్ ఆర్డర్ దూకుడుగా ఆడుతున్న సమయంలో, 9వ ఓవర్‌లో మూడో బంతికి ఈ అద్భుతమైన దృశ్యం కనిపించింది. మహ్మద్ వసీం జూనియర్ బౌలింగ్‌లో కివీస్ ఓపెనర్ రైస్ మారియు ఫ్లిక్ చేయడానికి ప్రయత్నించగా, బంతి లీడింగ్ ఎడ్జ్ తీసుకొని ఆఫ్–సైడ్ వైపుకు ఎగిరిపోయింది. కవర్స్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న బాబర్ తన కుడివైపు గాల్లోకి ఎగిరి, ఒంటిచేత్తో అద్భుతంగా క్యాచ్ పట్టాడు. ఈ క్యాచ్‌ను చూసిన ప్రేక్షకులు ఒక్కసారిగా ఆనందంతో కేరింతలు కొట్టారు. ఈ అద్భుతమైన క్యాచ్‌తో బాబర్ అజామ్ మైదానంలో తన నైపుణ్యాన్ని మరోసారి నిరూపించుకున్నాడు. ఫీల్డింగ్‌లో పాకిస్తాన్ జట్టు బలహీనంగా ఉందన్న విమర్శలకు ఈ క్యాచ్ సరైన సమాధానంగా నిలిచింది. బాబర్ కేవలం బ్యాటింగ్‌లోనే కాకుండా, ఫీల్డింగ్‌లోనూ మిగతా క్రికెటర్లకు స్ఫూర్తిగా నిలుస్తున్నాడు. ఈ అద్భుతమైన క్యాచ్ కేవలం మైదానంలోనే కాకుండా, సోషల్ మీడియాలోనూ విపరీతంగా వైరల్ అయింది. అభిమానులు బాబర్ అజామ్ ఫీల్డింగ్‌ను పొగుడుతూ అనే హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ చేయించారు. భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ సహా అనేక మంది క్రికెట్ నిపుణులు ఈ క్యాచ్‌పై ప్రశంసలు కురిపించారు. ఒక అభిమాని ట్వీట్ చేస్తూ "బాబర్ అజామ్ సిరీస్‌లో రాణించకపోయినా, ఈ ఒక్క క్యాచ్‌తో అందరి హృదయాలను గెలుచుకున్నాడు" అని పేర్కొన్నారు. మరొకరైతే "ఇది ఏదైనా ఐసీసీ టోర్నమెంట్‌లో జరిగి ఉంటే, ఈ క్యాచ్ హాల్ ఆఫ్ ఫేమ్‌లో చోటు దక్కించుకునేదే!" అని కామెంట్ చేశారు. కానీ, బాబర్ అజామ్ క్యాచ్ వార్తల్లో నిలిచిన ప్పటికీ, మ్యాచ్ పాకిస్తాన్ జట్టుకు అనుకూలంగా సాగలేదు. న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్ మిచెల్ హే 78 బంతుల్లో 99 పరుగులు చేసి జట్టును భారీ స్కోర్‌కి తీసుకెళ్లాడులి. చివరి బంతికి ఫోర్ కొట్టినప్పటికీ, అతను సెంచరీ మిస్ చేసుకోవడం క్రికెట్ అభిమానులకు నిరాశ కలిగించింది. 292 పరుగుల లక్ష్యాన్ని చేధించేందుకు పాకిస్తాన్ బరిలోకి దిగింది. అయితే టాప్ ఆర్డర్ పూర్తిగా విఫలమైంది. బాబర్ అజామ్ ఒక్క పరుగుకే ఔటయ్యాడు. ఫహీమ్ అష్రఫ్ (73), కన్కషన్ సబ్ నసీమ్ షా (51) తప్ప మిగతా బ్యాట్స్‌మెన్ పెద్దగా పోరాటం చేయలేకపోయారు. పాకిస్తాన్ 41.2 ఓవర్లలో 208 పరుగులకు ఆలౌటైంది, న్యూజిలాండ్ 84 పరుగుల తేడాతో గెలిచి సిరీస్‌ను 2–0తో కైవసం చేసుకుంది.

# లక్నో జట్టులోకి కొత్త అస్త్రం!!

**- లక్నో క్యాంపులోకి జాయిన్ అయిన ఆకాశ్ దీప్**

ఐపీఎల్ 2025లో లక్నో సూపర్ జెయింట్స్ పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. ఈ సీజన్ లో ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచుల్లో రెండింటిలో ఓడిపోయి విమర్శలను మూట గట్టుకుంది. ప్రస్తుతం లక్నో పాయింట్ల పట్టికలో రెండు పాయింట్లతో –0.150 రన్ రేట్‌తో ఆరో స్థానంలో కొనసాగుతోంది. ముఖ్యంగా కెప్టెన్ రిషభ్ పంత్.. అటు కెప్టెన్‌గా, ఇటు బ్యాటర్‌గా విఫలమవుతున్నాడు. ఈ క్రమంలో ఇప్పుడు లక్నో జట్టుకు ఓ బిగ్ బూస్ట్ అందింది. ఆ జట్టులోకి కీలక ప్లేయర్ ఎంట్రీ ఇచ్చాడు. లక్నో క్యాంపులోకి ఆకాశ్ దీప్ జాయిన్ అయ్యాడు. అతడు జట్టుతో కలిసిన వీడియోను ఫ్రాంఛైజీ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఆకాశ్ దీప్ హౌస్ లోకి వచ్చేశాడు అని రాసుకొచ్చింది. వీడియోలో ఆకాశ్ దీప్ కారులో నుంచి దిగి తన సహ ఆటగాళ్లతో కరచాలనం చేస్తూ కనిపించాడు. ఆకాశ్ దీప్.. ఆస్ట్రేలియా పర్యటనలో బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో వెన్ను గాయంతో ఇబ్బంది పడ్డాడు. దీంతో అప్పటి నుంచి అతడు చికిత్స తీసుకుంటూనే ఉంటున్నాడు. 2024 డిసెంబరు నుంచి అతడు ఆటకు దూరంగా ఉన్నాడు. ఈ క్రమంలోనే అతడు ఐపీఎల్ ప్రారంభ మ్యాచులకూ దూరమయ్యాడు. ఇప్పుడు అతడు.. లక్నో నెక్స్ట్ ముంబయి ఇండియన్స్‌తో ఆడబోయే మ్యాచ్ కోసం ఎంట్రీ ఇచ్చాడు.లక్నో... ఆకాశ్ దీప్‌ను ఐపీఎల్ 2025 వేలం పాటలో రూ.8 కోట్లకు కొనుగోలు చేసింది. చెన్నై సూపర్ కింగ్స్, పంజాబ్ కింగ్స్ తో పోటీ పడి మరీ అతడిని దక్కించుకుంది. ఆకాశ్ దీప్ 2022 నుంచి ఆర్సీబీ తరపున ప్రాతినిధ్యం వహించాడు. మొత్తం 8 ఐపీఎల్ మ్యాచులు ఆడాడు. అందులో 7 వికెట్లు తీశాడు. ఇతడు లక్నో జట్టులోకి చేరడంతో బౌలింగ్ లైనప్ లో మరింత బలం వచ్చినట్టుంది. కెప్టెన్ పంత్ కు చేతికి కూడా కొత్త అస్త్రం చేరినట్టైంది. చూడాలి మరి ఇతడు ఎలాంటి ప్రదర్శన చేస్తాడో..



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం





# రాహుకేతు పూజలో పాల్గొన్న పూజాహెగ్డే

శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని సినీ నటి పూజా హెగ్డే దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలసి ఆమె రాహుకేతు సర్ప దోష నివారణ పూజలు చేశారు. అనంతరం శ్రీ వాయు లింగేశ్వర స్వామి సమేత శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక దేవిని దర్శించుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రముఖ హీరోయిన్ పూజా హెగ్డే అనతి కాలంలోనే దాదాపు అందరు స్టార్ హీరోలతో నటించిన ఈ అమ్మడుకి ఇప్పుడు తెలుగు సినిమాలలో అవకాశాలు తగ్గాయి. ఎంత త్వరగా తెలుగులో మార్కెట్ వచ్చిందో అంతే త్వరగా తన ఫేమ్ కూడా పోగొట్టుకుందని చెప్పాలి. హెగ్డే దాదాపు రెండున్నరేళ్ల నుంచి తెలుగు సినిమాలో కనిపించలేదు. ఇక ఇలా తెలుగు సహా సౌత్ సినిమాల్లో కనుమరుగు అయిపోయింది అనుకున్న పూజా హెగ్డే, మళ్ళీ ఇపుడు వరుస సినిమాలు లైన్ లో పెట్టింది. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న 'రెట్రో' లో హీరోయిన్ గా కనిపిస్తుంది. అలాగే, రజినీకాంత్ 'కూలీ' సినిమాలో పూజా స్పెషల్ సాంగ్ చేయనుంది. రాఘవ లారెన్స్ 'కాంచన 4' మూవీలో కూడా నటించనున్నట్లు సమాచారం. అలాగే హిందీలో కూడా ఓ మూవీ చేస్తోంది. అయితే అవకాశాలు వచ్చాయి కానీ అవి ఎంతవరకు హిట్ అనేది విడుదల అయిన తర్వాత తెలుస్తుంది. దీంతో తాజాగా ఈ అమ్మడు తన కెరీర్ కోసం ప్రత్యేక పూజలో పాల్గొంటుంది. తాజాగా ఇవాళ పూజా హెగ్డే తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్ని స్వామి, అమ్మవారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంది. దర్శనం అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులు శేష వస్త్రం తో సత్కరించి, వేద ఆశీర్వచనాలు... తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి.

# హిట్-3లో కార్తీ ఎంట్రెన్స్

అగ్ర కథానాయకుడు నాని ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ సినిమాలో తమిళ నటుడు కార్తీ అతిథి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. కొందరు ఏమో కార్తీ నానితో కలిసి కనిపిస్తాడని ప్రచారం చేస్తుండగా.. మరికొందరు కార్తీ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించవచ్చని అంటున్నారు. 'హిట్ 3' క్లైమాక్స్ లో కొత్త హీరో ఎంట్రీ ఇస్తాడని ఆ హీరో పాత్రలోనే కార్తీ రాబోతున్నాడని.. ఇది 'హిట్ 4' కి లీడ్ ఇస్తుందని కూడా టాక్ నడుస్తుంది. కాగా దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక హిట్ 3 విషయానికి వస్తే.. -క్రై-మ్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌తో రానున్న ఈ సినిమాలో నాని అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నారు. కన్నడ బ్యూటీ- శ్రీనిధి శెట్టి ఈ సినిమాలో




కథానాయికగా నటిస్తుంది. ఆ మధ్య రిలీజ్ చేసిన హిట్ 3 -ట్రైలర్ విశేషంగా ఆకట్టు-కుంది. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్టంల్గ÷నర్ గా వచ్చిన హిట్ 3 -ట్రైలర్ అందరిని ఆశ్చర్యపరించింది. నేచురల్ స్టార్ కాస్త మోస్ట్ వైలెంట్ స్టార్ గా మారాడనే కామెంట్స్ వినిపించాయి. ఈ సినిమాలో నాని తో పాటి మరొక స్టార్ హీరో కూడా నటిస్తున్నాడట. కోలీవుడ్ స్టార్ హీరో అయిన కార్తీకి టాలీవుడ్ లో మంచి మార్కెట్ ఉంది. ఈ స్టార్ హీరో సినిమాలు తమిళ్ తో పాటు తెలుగులోను మంచి కలెక్షన్స్ రాబడతాయి. కాగా సర్దార్, వా వాతియార్ వంటి సినిమాలో పోలీస్ రోల్ లో అదరగొట్టిన కార్తీ ఇప్పుడు హిట్ 3 లో ఓ ముఖ్య పాత్రలో కనిపించబోతున్నాడని సమాచారం. త్వరాలోనే అందుకు సంబంధించి త్వరలోనే అధికారకే ప్రకటన రానుంది. భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ సినిమాను వరల్డ్ వైడ్ గా మే 9 న రిలీజ్.కానుంది

# ఆహాలో హోంటౌన్ వెబ్ సీరిస్




## - పాతరోజులు గుర్తుకు వచ్చాయన్న రాజీవ్ కనకాల

రాజీవ్ కనకాల, ఝాన్సీ ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ 'హోం టౌన్' మనసుని హత్తుకునే కుటుంబ కథతో రూపొందింది. ఈ సిరీస్‌కు శ్రీకాంత్ దర్శకత్వం వహించారు. ఆహా వేదికగా శుక్రవారం నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలోనే గురువారం మీడియా వాళ్ల కోసం ప్రత్యేకంగా సిరీస్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాజీవ్ కనకాల మాట్లాడారు. ఇది తప్పకుండా ప్రేక్షకులకు నచ్చుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. సిరీస్ చూసిన తర్వాత ప్రేక్షకులకు చిన్ననాటి రోజులు గుర్తుకు వస్తాయన్నారు.మేము కూడా ఇప్పుడే ఈ సిరీస్‌ను పూర్తిగా చూశాం. కొన్ని ఎపిసోడ్స్ చూస్తుంటే 35 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయాను. నా చిన్ననాటి లవ్‌స్టోరీలు, స్నేహితులతో చేసిన అల్లరి అన్నీ గుర్తుకువస్తున్నాయి. నటీనటులందరూ చక్కగా యాక్ట్ చేశారు. శ్రీకాంత్ దీనిని ఎంతో హృద్యంగా రూపొందించారు. మాతోపాటు-సిరీస్ చూసిన వారి రియాక్షన్స్ చూసి ఆనందంగా అనిపించింది. సిరీస్‌ను రూపొందించడంలో నిర్మాత మాకెంతో సపోర్ట్‌గా నిలిచారని రాజీవ్ తెలిపారు. అనంతరం నిర్మాత నవీన్ మాట్లాడుతూ.. తర్వాత సంస్థ నుంచి వస్తోన్న వెబ్ సిరీస్ ఇది. అందులో యాక్ట్ చేసిన ముగ్గురు పిల్లలు ఓవర్ నైట్‌లో స్టార్స్ అయ్యారు. అదే ఇప్పుడు రిపీట్ కావాలని కోరుకుంటు-న్నా. ఈ సిరీస్‌లో రాజీవ్ గారి పాత్ర.. మొదటి నుంచి లాస్ట్ వరకూ ఉంటుంది. ఆ సిరీస్‌కు ఎంతటి పాపులారిటీ వచ్చిందో ఈ సిరీస్‌కూ వస్తుందని భావిస్తున్నా అని అన్నారు.


# గృహ హింస కేసు.. బాంబే హైకోర్టును ఆశ్రయించిన హన్సికా మోత్వానీ

టాలీవుడ్ నటి హన్సికా మోత్వానీ బాంబే హైకోర్ట్‌ను ఆశ్రయించింది. తనపై నమోదైన గృహ హింస (కేసును కొట్టివేయాలని కోరుతూ బాంబే హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసింది. గతేడాది ప్రశాంత్ మోత్వానీ (హన్సికా మోత్వానీ సోదరుడు) భార్య ముస్కాన్ నాన్సీ హన్సిక కుటుంబంపై గృహ హింస కేసును నమోదు చేసిన విషయం తెలిసిందే. 2024న డిసెంబర్ 18న ముంబైలోని అంబోలి పోలీస్ స్టేషన్‌లో ఈ ఫిర్యాదు నమోదైంది.ఇందులో హన్సికా, ఆమె తల్లి మోనా మోత్వానీ తన భర్తతో వివాహం, రిలేషన్‌షిప్ విషయంలో జోక్యం చేసుకొని మనస్పర్థలు వచ్చేలా చేశారని ముస్కాన్ ఆరోపించింది. తన భర్త గృహ హింసకు కూడా పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో తాను బెల్ ఫాల్సీ అనే నాడీ సంబంధిత రుగ్మత (పక్షవాతం) బారిన పడ్డానని చెప్పింది ముస్కాన్ . హన్సిక, అత్త ఆస్తి లావాదేవీలకు సంబంధించి మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడుతున్నారని తెలిపింది.ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ సరంగ్ కోట్వాల్, జస్టిస్ మోడక్‌లతో కూడిన ధర్మాసనం ముస్కాన్ నాన్సీకి నోటీసులు జారీ చేసి తదుపరి విచారణను జూలై 3కి వాయిదా వేసింది.ముస్కాన్ నాన్సీ జేమ్స్ టీవీ నటిగా గుర్తింపు తెచ్చుకుంది. "మాతా కీ చౌకీ" సీరియల్‌లో నటించి స్టార్ అయిన ఈ భామ 2021లో ప్రశాంత్ మోత్వానీని వివాహం చేసుకుంది. అయితే ఈ జంట 2022లోనే విడిపోవాలని నిర్ణయించుకుంది. కానీ సడన్‌గా నాన్సీ 2024 డిసెంబర్‌లో మోత్వానీ కుటుంబంపై గృహ హింస కేసు పెట్టడంతో ఈ విషయం సంచలనంగా మారింది. గృహ హింస కేసులో హన్సికా, ఆమె తల్లి జ్యోతి మోత్వానీ కేసు నమోదు అవ్వగా.. గత ఫిబ్రవరి ముంబై సెషన్స్ కోర్టు నుండి ముందస్తు బెయిల్ పొందారు.

# సిద్దార్థ్....భాస్కర్ మధ్య గ్యాప్

**● అదంతా సినిమాలో మామూలే అని వివరణ**

సిద్ధార్థ్ జొన్నలగడ్డ హీరోగా నటిస్తూ, బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో 'జాక్' అనే సినిమా రూపొందింది. ఈ నెల 10న విడుదల కానున్న ఈ చిత్రం చిత్రీకరణ సమయంలో వీరిద్దరి మధ్య గ్యాప్ పెరిగిందని, సిద్ధార్థ్, దర్శకత్వంలోనూ ఆసక్తి చూపిస్తూ సృజనాత్మక పనుల్లో ఎక్కువగా పాల్గొంటున్నాడని, ఇది భాస్కర్‌కు అసంతృప్తి కలిగించిందని, ఒక పాటను భాస్కర్ లేకుండా చిత్రీకరించారని సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వ్యాపించాయి. ట్రైలలర్ విడుదల కార్యక్రమంలో సిద్ధార్థ్ మరియు భాస్కర్ ఈ అంశంపై స్పష్టత ఇచ్చేందుకు ప్రయత్నించారు. సినిమా అనేది టీం వర్క్ తో కూడిన పక్రియ, అందరూ చిత్రం కోసం శ్రమిస్తారు, తమ డిస్కషన్ గదిలోకి వెళ్తే అది ఒక యుద్ధ రంగంలా అనిపిస్తుందని, సినిమా కోసం తాము వాదించుకుంటాం, తిట్టుకుంటాం కొట్టుకునేదాకా వెళ్తాము, కానీ ఆ గది నుంచి బయటకు వచ్చిన తర్వాత అన్నీ మర్చిపోతామని భాస్కర్ అన్నారు. సిద్ధార్థ్‌కు అన్ని విషయాలపై లోతైన అవగాహన ఉందని, అది సినిమాకు ఒక బలంగా మారుతుందని, ఒక సన్నివేశాన్ని అతనికి అప్పగించి నిశ్చింతగా ఉండవచ్చని, కెమెరా వద్ద 'రోలింగ్..కట్' అని చెప్పడమే సరిపోతుందని భాస్కర్ అభిప్రాయపడ్డారు. సిద్ధార్థ్ కూడా గండిపేట వద్ద ఒక పాటను దర్శకుడు లేకుండా తీశామని, అయితే ఆ సమయంలో భాస్కర్ ఎడిటింగ్ పనుల్లో నిమగ్నమై ఉన్నారని అన్నారు, 'మీరు ఏసీ గదిలో పని చేయండి, మేము ఎండలో కష్టపడతాం' అని ఇద్దరూ సరదాగా మాట్లాడుకున్నామని, భాస్కర్‌కు తెలియకుండా లేదా ఆయన అనుమతి లేకుండా సాంగ్ షూట్ ఎలా సాధ్యమవుతుందని సిద్దూ జొన్నలగడ్డ మీడియాను ప్రశ్నించారు.




# స్పిరిట్‌లో రామ్‌గోపాల్ వర్మ ?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబోలో 'స్పిరిట్' అనే భారీ చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచి షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా ? అని ఎదురుచూస్తున్నారు ఫ్యాన్స్. అయితే రీసెంట్ గా ఉగాది పండుగా వేడుకలలో పాల్గోన్న సందీప్ మాట్లాడుతూ.. ప్రభాస్ స్పిరిట్ సినిమా షూటింగ్‌ను మెక్సికోలో జరుపబోతున్నట్లు-ప్రకటించాడు. ఇంతకంటే ఏం అప్‌డేట్ ఇవ్వలేమని తెలిపాడు. ఇదిలా ఉంటే ఈ మూవీలో స్పెషల్ క్యారెక్టర్ చేయబోతున్నారనే వార్తలపై తాజాగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ స్పందించాడు. వర్మ ఇంతకు ముందు ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ' చిత్రంలో స్పెషల్ క్యామియో చేసిన సంగతి తెలిసిందే. చీఫ్ చింటు అనే స్ట్రీట్ ఫుడ్ వ్యాపారిగా ఆయన ఈ మూవీలో కనిపించాడు. ఆయన కనిపించిన సీన్స్ కొద్ది సేపే అయిన థియటర్లో ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. దీంతో సందీప్ రెడ్డి తీస్తున్న 'స్పిరిట్' సినిమాలోనూ ఆర్జీవీ నటిస్తారని టాక్ నడిచింది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న వర్మ.. ప్రభాస్ తో మరోసారి కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం పై క్లారిటీ- ఇచ్చాడు..



' 'స్పిరిట్' సినిమాలో నేను ఓ క్యారెక్టర్ ప్లే చేస్తున్నాననే వార్త చాలా రోజులుగా వింటు-న్నాను. కానీ ఇందులో ఏమాత్రం నిజం లేదు. ఎందుకంటే అసలు నేను సందీప్ వంగాని ఎప్పుడూ అడగలేదు. దాని గురించి నాకు ఏమీ తెలియదు. నాకు అశ్వినీ దత్, ప్రభాస్ తెలుసు. సరదాగా 'కల్కి' లో చేయమని అడిగారు.. చేశాను అంతే. దాని కోసం పెద్దగా ఆలోచించి చేసిందేమీ లేదు. కానీ 'కల్కి' సినిమాలో నా పాత్రకి జనాల నుంచి వచ్చిన రియాక్షన్ చూసి సర్ప్రైజ్ అయ్యాను' అని క్లారిటీ- ఇచ్చారు వర్మ.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656